
ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 03 సంచిక -31 పేజీలు - 8 వెల - 03/- సోమవారం 18 మే 2026



# ఆక్వా, పొగాకు రైతులను ఆదుకోండి..

ఆక్వా, పొగాకు రైతుల సమస్యలపై కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖలు
రొయ్యల మేత ధరల పెరుగుదలపై జోక్యం చేసుకోవాలని వినతి
సిగరెట్లపై పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని అభ్యర్థన
మేత ధరల నియంత్రణకు నెలవారీ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి




**అమరావతిమే 17 రిపబ్లిక్ (న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి వేర్వేరుగా లేఖలు రాశారు. రొయ్యల మేత ధరల పెరుగుదల, పొగాకుపై అధిక పన్నుల భారం వంటి కీలక అంశాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ఆక్వా రైతులకు ఊరట కల్పించండి..
రాష్ట్రంలో రొయ్యల మేత ధరలు విపరీతంగా పెరగడంపై ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. 2026 జనవరి నుంచి మే మధ్య కాలంలో సోయా, ఫిష్ మీల్ వంటి ముడిసరుకుల **మిగతా 2లో...**

## శాంతి ఒప్పందం కుదరకపోతే
# గడ్డుకాలం తప్పదు

ఇరాన్‌పై వైమానిక దాడుల పునరుద్ధరణపై అమెరికా సమాలోచనలు
శాంతి ఒప్పందం కుదరకపోతే గడ్డుకాలం తప్పదని ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్
చర్చలకు అమెరికా సుముఖంగా ఉన్నా, వారిపై అపనమ్మకం ఉందన్న ఇరాన్
హర్మూజ్ వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తతలు, అమెరికా నౌకాదళం మోహరింపు





**ఢిల్లీ మే 17 రిపబ్లిక్ (న్యూస్)**
పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నడుమ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్ ప్రపంచవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. 'ఇది తుఫాను ముందున్న ప్రశాంతత' అనే వ్యాఖ్యతో కూడిన ఒక ఏఐ-జనరేటెడ్ చిత్రాన్ని ఆయన పంచుకున్నారు. ఇరాన్‌పై మళ్లీ వైమానిక దాడులు ప్రారంభించే అంశంపై ట్రంప్ **మిగతా 2లో...**

# తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

**మే 19 నుంచి 24 వరకు అత్యంత తీవ్రంగా వడగాలులు**

45 డిగ్రీలు దాటి రికార్డు స్థాయి ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం
ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లవద్దని సూచన
వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, రోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని సలహా

**అమరావతిమే 17 రిపబ్లిక్ (న్యూస్)**
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. **మిగతా 2లో...**



# విజయ్ నాకు సమవుజ్జీ కాదు

రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు
కమల్ సీఎం అయితే అసూయపడతా
స్టాలిన్ నాకు మంచి మిత్రుడు
పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాణ్ని
రాజకీయాలతో సంబంధం లేదు



2లో.

# టాపర్లు అబ్బాయిలు

ఇంజినీరింగ్ 73.36 శాతం
అగ్రికల్చర్ ఫార్మసీలో 86.27 శాతం అర్హత
వారం రోజుల్లో కౌన్సెలింగ్ షెడ్యూల్
ఇంజినీరింగ్ మొదటి ర్యాంకర్ అమ్మాయి
అగ్రికల్చర్, ఫార్మసీలో టాపర్ అబ్బాయి
-ఎప్ సెట్-2026 ఫలితాలను విడుదల చేసిన ప్రభుత్వ సలహాదారు కేశవ రావు




2లో.

# ఎబోలా వైరస్ కలకలం

హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ
కాంగోలో 88 మంది మృతి
మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు



2లో.

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి

కేటీఆర్ విమర్శలు
నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ
బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్



**హైదరాబాద్ మే 17 రిపబ్లిక్ (న్యూస్)**
కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. **మిగతా 2లో...**

## నాలుగు కేటగిరీలుగా
# తెలంగాణ ఉద్యమకారులు



తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు నాలుగు కేటగిరీలు
కేశవరావు నేతృత్వంలో సమావేశమైన ఉన్నతస్థాయి కమిటీ
ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన వారికి తొలి ప్రాధాన్యం
రాజకీయాలకు అతీతంగా, పక్షపాతం లేకుండా గుర్తింపు ప్రక్రియ
జిల్లాల పర్యటనలు, అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయం

**హైదరాబాద్ మే 17 రిపబ్లిక్ (న్యూస్)**
తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు నేతృత్వంలోని ఈ కమిటీ ఆదివారం తొలిసారి **మిగతా 2లో...**



# ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు
కీలక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు సర్కారు
వితంతువులకు కొత్తగా పెన్షన్లు
త్వరలోనే ఆన్ లైన్ లో పేర్లు నమోదుకు అవకాశం

**అమరావతిమే 17 రిపబ్లిక్ (న్యూస్)**
రాష్ట్రంలోని వితంతువులకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12వ తేదీ నుంచి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. **మిగతా 2లో...**

# ఎబోలా వైరస్ కలకలం

## హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన డబ్ల్యూహెచ్ఓ

## కాంగోలో 88 మంది మృతి

## మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు

**కాంగో:** ప్రాణాంతక ఎబోలా వైరస్ ఆఫ్రికా దేశం కాంగోలో మరోసారి కలకలం రేపుతున్న నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఆరోగ్య సంక్షోభాన్ని అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిగా ఆదివారం ప్రకటించింది. ఈ రకం వైరస్‌కు టీకా అందుబాటులో లేదని అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది.కాగా, అత్యంత వేగంగా వ్యాపించే ఎబోలా వైరస్ కారణంగా కాంగోలో 88 మంది మరణించారు. మరో 336 మందికి ఎబోలా వైరస్ సోకిందని ఆఫ్రికాలోనే అతిపెద్ద ప్రజారోగ్య కేంద్రం సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) శనివారం తెలిపింది. ఈ మేరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తమైంది. బండిబుగ్యో ఎబోలా వైరస్ రకం వల్ల సంభవించిన ఈ వ్యాప్తి అంతర్జాతీయంగా ఆందోళన కలిగించే విషయమని డబ్ల్యూహెచ్ఓ అభిప్రాయపడింది. ఎబోలా కేసుల సంఖ్య, వ్యాప్తి వాస్తవ పరిస్థితిపై స్పష్టత లేదని తెలిపింది. ఈ క్రమంలో అంతర్జాతీయ ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా, ఇది అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనల ప్రకారం రెండో అత్యున్నత హెచ్చరిక స్థాయి.

**కాంగోలో ఆందోళనకరంగా వైరస్ వ్యాప్తి : డబ్ల్యూహెచ్ఓ**

ఎబోలా సంక్రమించిన వ్యక్తుల వాస్తవ సంఖ్య, భౌగోళిక వ్యాప్తికి సంబంధించి క్లారిటీ రావాల్సి ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఈ ఎబోలా వైరస్ వల్ల ప్రపంచ దేశాలకు తక్షణ ముప్పు లేకపోయినా, కాంగో పొరుగు దేశాలకు వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని హెచ్చరించింది. ఇప్పటికే కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోందని పేర్కొంది.

**కాంగో హెల్త్ మినిస్టర్ ఏమన్నారంటే?**

తమ దేశంలో ఎబోలా వైరస్ వ్యాప్తిపై కాంగో ఆరోగ్య మంత్రి శామ్యూల్ రోజర్ కంబా స్పందించారు. బుండిబుగ్యో రకం ఎబోలా వైరస్‌కు వ్యాక్సిన్ లేదన్నారు. ఈ వైరస్ వ్యాప్తికి నిర్దిష్ట చికిత్స లేదని చెప్పారు. ఈ వైరస్ సోకిన మొదటి రోగి ఒక నర్సు అని తెలిపారు. ఆమె ఈ ఏడాది ఏప్రిల్ 24న ఇటూరి ప్రావిన్స్ రాజధాని బునియాలోని ఒక ఆరోగ్య కేంద్రానికి ఎబోలా లక్షణాలతో వచ్చారని వెల్లడించారు. ఈ వ్యాధి సోకితే జ్వరం, రక్తస్రావం, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని ఖ.

ఈ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందడాన్ని అత్యంత ఆందోళనకరంగా వైద్య సహాయక బృందం డాక్టర్స్ విత్‌అవుట్ బోర్డర్స్ (ఎంఎస్ఎఫ్) పేర్కొంది. ఇంత తక్కువ సమయంలో ఇన్ని ఎబోలా కేసులు నమోదవ్వడం, మరణాలు అత్యంత ఆందోళన కలిగించే విషయమని అభిప్రాయపడింది. ఈ సంస్థ ప్రస్తుతం ఎబోలా వైరస్ వ్యాప్తి చెందిన ఇటూరి ప్రాంతానికి వైద్య, సహాయక సిబ్బందిని తరలిస్తోంది.

**మరణాల శాతం ఎక్కువ : వైద్య అధికారులు**

మరోవైపు, వైద్య అధికారులు సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ రకం ఎబోలా వైరస్ సోకితే మరణాల రేటు చాలా ఎక్కువగా ఉంటుందని హెచ్చరించారు. వ్యాధి సోకిన వారిలో మరణాల రేటు 50 శాతం వరకు చేరవచ్చని అంచనా వేశారు. 2007లో తొలిసారిగా ఈ స్ట్రెయిన్‌ను గుర్తించారని చెప్పారు. కాంగోకు పొరుగున ఉన్న ఉగాండాలోని ఓ వ్యక్తిని ఈ వైరస్ తొలిసారి బలిగొందని వెల్లడించారు. 1976లో గుర్తించిన జైర్ రకం ఎబోలా వైరస్‌కు మాత్రమే వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి చాలా ఎక్కువగా ఉందని హెచ్చరించారు.

**50 ఏండ్లల్లో 15వేల మంది మృతి**

ఎబోలా వైరస్ వల్ల ఆఫ్రికాలో గత 50 ఏండ్లల్లో సుమారు 15,000 మంది చనిపోయారు. ఈ వైరస్ సోకి గతేడాది ఆగస్టులో మధ్య ఆఫ్రికాలో 34 మంది మరణించారు. 2018- 2020 మధ్య కాంగోలో ఎబోలా వైరస్ వ్యాప్తి చెంది దాదాపు 2,300 మంది చనిపోయారు. కాగా, గబ్బిలాల నుంచి మనషులకు ఈ ఎబోలా వ్యాధి వ్యాపిస్తుంది. తీవ్రమైన రక్తస్రావం, అవయవ వైఫల్యానికి కారణమవుతుంది. ఈ వైరస్ సోకిన వ్యక్తి శారీరక ద్రవాలు, రక్తాన్ని తాకినప్పుడు ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. ఈ ప్రాణాంతకమైన ఎబోలా వైరస్ 21 రోజులపాటు రోగిలో సజీవంగా ఉంటుంది.

# విజయ్ నాకు సమవుజ్జీ కాదు

## రజినీకాంత్ సంచలన వ్యాఖ్యలు

**మే 17 రిపబ్లిక్ (న్యూస్)**

తమిళనాడు ప్రజలు మార్పు కోరుకున్నారని.. అందుకే విజయ్ గెలిచారని స్టార్ హీరో రజినీకాంత్ అన్నారు. తనకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదన్నారు. తానే గనక పార్టీ పెడితే కచ్చితంగా గెలిచేవాడినన్నారు. డీఎంకే అధినేత స్టాలిన్ తనకు మంచి స్నేహితుడని తెలిపారు. అందుకే ఆయన్ని కలిసినట్లు వెల్లడించారు. ఎన్నికల ఫలితాల అనంతరం స్టాలిన్‌ను కలిసిన నేపథ్యంలో రజినీపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆదివారం చెన్నైలోని తన నివాసంలో మీడియా



సమావేశం ఏర్పాటు చేసి వివరణ ఇచ్చారు. మరోవైపు విజయ్ సీఎంగా గెలవకూడదని తాను ఎలాంటి ప్రయత్నం చేయలేదని రజినీకాంత్ చెప్పారు. విజయ్‌ను తనకు సమవుజ్జీగా భావించడం లేదన్నారు. తమ వయసులో 28 ఏళ్ల వ్యత్యాసం ఉందన్నారు. కమల్ హాసన్ సీఎం అయితే అసూయ పడతాను గానీ, విజయ్ విషయంలో అలాంటిదేమీ లేదన్నారు. రెండు ప్రధాన పార్టీలను ఢీకొని గెలిచిన విజయ్‌కు తాను శుభాకాంక్షలు తెలిపానని గుర్తుచేశారు.

ఇటీవల ఎయిర్‌పోర్టులో ఓ వ్యక్తి విజయ్ గురించి ప్రస్తావించగా రజినీకాంత్ నవ్వుతూ వెళ్లిపోయిన విషయం తెలిసిందే. దీనిపై విమర్శలు రావడాన్నీ రజినీ తాజాగా ప్రస్తావించారు. ఎవరో వ్యక్తి ఫోన్‌లో రికార్డు చేస్తూ అడిగిన ప్రశ్నకు తాను స్పందించలేదన్నారు. తాను అనవసరంగా ఇతర విషయాల గురించి మాట్లాడే వ్యక్తిని కాదన్నారు.

# శాంతి ఒప్పందం కుదరకపోతే గడ్డుకాలం తప్పదు

**మొదటిపేజీ తరువాయి**

తన ఉన్నతాధికారులతో చర్చిస్తున్నారనే వార్తల నేపథ్యంలో ఈ పోస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది.

ట్రంప్ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన చిత్రంలో ఆయన తన ట్రేడ్‌మార్క్ 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' టోపీతో ఒక అమెరికన్ నేవీ అడ్మిరల్‌తో కలిసి యుద్ధ నౌకపై నిలబడి ఉన్నారు. అల్లకల్లోలంగా ఉన్న సముద్రం, మెరుపులతో కూడిన వాతావరణం, వెనుక వైపున ఇరాన్ యుద్ధ నౌకలు కనిపించడం వంటివి టెహ్రాన్‌కు ప్రత్యక్ష హెచ్చరికలు పంపుతున్నట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పోస్ట్ ద్వారా ట్రంప్ ఇరాన్‌కు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారని అంతర్జాతీయ మీడియా వ్యాఖ్యానిస్తోంది.

ఇదే సమయంలో, ఇరాన్ విషయంలో ట్రంప్ యంత్రాంగం ఒక కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమవుతోందని 'న్యూయార్క్ టైమ్స్' కథనం వెల్లడించింది. దౌత్యపరమైన ప్రయత్నాలు విఫలమైతే, ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్యలు చేపట్టేందుకు



అవసరమైన ప్రణాళికలపై ట్రంప్ సహాయకులు చర్చిస్తున్నారని ఆ కథనం పేర్కొంది. ఇటీవలే ఒక ఫ్రెంచ్ బ్రాడ్‌కాస్టర్‌తో ఫోన్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ట్రంప్ "త్వరలో శాంతి ఒప్పందం జరగకపోతే ఇరాన్‌కు చాలా గడ్డుకాలం తప్పదు. ఒప్పందం చేసుకోవడం వారి ప్రయోజనాలకే మంచిది" అని వ్యాఖ్యానించారు.

మరోవైపు, కొత్తగా చర్చలు జరపడానికి ట్రంప్ సుముఖంగా ఉన్నట్టు తమకు సంకేతాలు అందాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ తెలిపారు. అయితే, వాషింగ్టన్ ఉద్దేశాలపై తమకు తీవ్ర 'అపనమ్మకం' ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలీబాఫ్ కూడా తమ 14-సూత్రాల శాంతి ప్రణాళికకు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏవీ ఫలించవని హెచ్చరించారు.

గత నెలలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రపంచంలోని దాదాపు 20 శాతం చమురు వాణిజ్యం ఈ మార్గం గుండానే సాగుతుంది. ఈ ప్రాంతంలో అమెరికా తన నౌకాదళాన్ని బలంగా మోహరించింది. ఈ పరిణామాలన్నీ మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయనే ఆందోళనలను రేకెత్తిస్తున్నాయి.

# రెండ్రోజుల్లో రెండు సార్లు సీఎన్జీ ధర పెంపు

## వాహనదారులపై ఇంధన భారం -ఇటీవల రూ.2 పెంపు..మళ్లీ ఇప్పుడు రూపాయి పెంపు

**న్యూఢిల్లీ మే 17 రిపబ్లిక్ (న్యూస్)**

వాహనదారులపై ఇంధన భారం మరింత పెరిగింది. దేశవ్యాప్తంగా ఇంధన ధరల పెరుగుదలతో ఇప్పటికే సతమతమవుతున్న సామాన్యుడికి సీఎన్‌జీ కంపెనీలు మరో గట్టి షాక్ ఇచ్చాయి. ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు పడుతున్న సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం దేశీయంగా సీఎన్‌జీ ధరలను మరోసారి పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో పెను భారం పడినట్లైంది. తాజాగా కేజీ సీఎన్‌జీపై మరో రూపాయి చొప్పున ధరను పెంచారు. ఈ పెంపుతో అటు సొంత వాహనదారులు, ఇటు ఆటో, క్యాబ్ డ్రైవర్ల బడ్జెట్ తలకిందులైంది. గడిచిన 48 గంటల్లోనే సిఎన్‌జి ధరలు పెరగడం ఇది రెండోసారి. అంతకు ముందు మే 15న చమురు కంపెనీలు సీఎన్‌జీ ధర కిలో రూ.2 మేర పెంచాయి. కేవలం మూడు రోజుల




వ్యవధిలోనే సీఎన్‌జీ వాహనదారులపై మొత్తంగా మూడు రూపాయల అదనపు భారం పడినట్లయింది. తాజా పెంపుతో రాజధాని ఢిల్లీలో సీఎన్‌జీ ధర కేజీ రూ.80.09కి చేరింది. ముంబయిలోని 84.09కి చేరింది. అలాగే, ఉత్తరప్రదేశ్‌లోని నోయిడా-గజియాబాద్ ప్రాంతంలో ఈ రేటు రూ.88.70గా నమోదు కాగా.. హైదరాబాద్‌లో అత్యధికంగా రూ.100కు చేరింది. పశ్చిమాసియా యుద్ధం, హోర్ముజ్ జలసంధిలో విధించిన ఆంక్షల నేపథ్యంలో గ్యాస్, చమురు ట్యాంకర్ల రవాణా నిలిచిపోయింది. ఈ పరిణామాల కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు భారీగా పెరగడంతో, దేశీయంగానూ ఇంధన ధరలను పెంచడం అనివార్యమైంది. నిరంతరం పెరుగుతున్న ఈ ధరలు సామాన్య, మధ్యతరగతి వాహనదారుల జేబుకు చిల్లు పెడుతున్నాయి. ఇప్పటికే పెట్రోల్ ,డీజిల్ లీటర్ పై మూడు రూపాయలు కేంద్రం అదనంగా పెంచేసింది.

# ఆక్వా, పొగాకు రైతులను ఆదుకోండి..

**మొదటిపేజీ తరువాయి**

ధరలు 20 శాతానికి పైగా పెరిగాయని, దీంతో మేత తయారీ ఖర్చు కిలోకు రూ.31కి పైగా పెరిగిందని లేఖలో ప్రస్తావించారు. ముడిసరుకుల ధరలు తగ్గినప్పుడు రైతులకు ప్రయోజనం బదిలీ చేయని కంపెనీలు, ఇప్పుడు భారాన్ని మోపడం సరికాదని రైతులు వాదిస్తున్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలో ఫిష్ మీల్ ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, సోయా దిగుమతులపై ఆంక్షలు సడలించాలని కేంద్రాన్ని కోరారు. మరోవైపు, పౌల్ట్రీ తరహాలో ముడిసరుకుల ధరల ఆధారంగా మేత ధరలను ప్రతి నెలా సమీక్షించే విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

**పొగాకు రైతులను ఆదుకోండి..**

ఇదే సమయంలో, ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా సీఎం దృష్టి సారించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు వేర్వేరు లేఖలు రాశారు. సిగరెట్లపై జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీని భారీగా పెంచడం వల్ల కొనుగోళ్లు మందగించాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు.

గతేడాది వేలంలో కిలోకు రూ.280 ఉన్న ప్రారంభ ధర, ఈ ఏడాది రూ.250కి పడిపోయిందని తెలిపారు. ఈ పన్నుల విధానం వల్ల 43 వేల మంది రైతులు, లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.

# తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

**మొదటిపేజీ తరువాయి**

ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, ఈ ఆరు రోజుల్లో వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు.బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా తాగునీటి బాటిల్‌ను వెంట ఉంచుకోవాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఈ కాలంలో ఎండకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉండటం శ్రేయస్కరం.

# ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

**మొదటిపేజీ తరువాయి**

శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులు త్వరలోనే ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అనేక రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# బండి సంజయ్‌నుబర్తరఫ్ చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు.రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు.దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

# నాలుగు కేటగిరీలుగా తెలంగాణ ఉద్యమకారులు

**మొదటిపేజీ తరువాయి**

సమావేశమై, అసలైన ఉద్యమకారులను నాలుగు కేటగిరీల కింద గుర్తించాలని తీర్మానించింది. ఈ ప్రక్రియను రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని కమిటీ స్పష్టం చేసింది.సమావేశం అనంతరం కమిటీ తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. దీని ప్రకారం, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఉద్యమ సమయంలో గాయపడిన వారిని రెండో కేటగిరీలో, అరెస్టులు, జైలు జీవితం, కేసులు ఎదుర్కొన్న వారిని మూడో కేటగిరీలో చేర్చనున్నారు. ఇక క్షేత్రస్థాయిలో ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిని నాలుగో కేటగిరీ కింద గుర్తించనున్నారు. వీరిని గుర్తించేందుకు అప్పటి వార్తాపత్రికల క్లిప్పింగులను ఆధారంగా తీసుకోనున్నారు.గత ప్రభుత్వం కొద్దిమందికి మాత్రమే లబ్ధి చేకూర్చిందని, తమ ప్రక్రియ అలా ఉండదని కమిటీ తేల్చిచెప్పింది. ఉద్యమకారుల గుర్తింపునకు కఠినమైన ప్రమాణాలను రూపొందిస్తామని, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ గౌరవం అందించేందుకు సమగ్ర డేటాబేస్ సిద్ధం చేస్తామని పేర్కొంది. 1969, 1972, 1996 నాటి ఉద్యమకారులతో పాటు వివిధ ఉద్యోగ, కుల, న్యాయవాద, కళాకారుల జేఏసీల నుంచి కూడా సూచనలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది.అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో కమిటీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, అలాగే అభిప్రాయ సేకరణ కోసం జిల్లాల పర్యటనలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం...

## యూనిట్-3లో ఎగసిపడిన మంటలు

**మే 17 రిపబ్లిక్ (న్యూస్)**

నల్గొండ జిల్లా దామరచర్లలో నిర్మాణ దశలో ఉన్న యాదాద్రి అల్ట్రా మెగా థర్మల్ పవర్ స్టేషన్‌లో ఆదివారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లాంట్‌లోని యూనిట్-3లో ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో అక్కడ పనిచేస్తున్న కార్మికులు, ఇంజినీర్లు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

యూనిట్-3 పరిధిలోని టర్బైన్ డ్రివెన్ బాయిలర్ ఫీడ్ పంప్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకుంది. పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడమే ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు అంచనా వేస్తున్నారు. చమురు లీకేజీ కారణంగా మంటలు వేగంగా వ్యాపించి, ప్లాంట్ ప్రాంగణమంతా దట్టమైన నల్లటి పొగ కమ్ముకుంది. ఈ ప్రమాదంలో పంప్ ఏరియాలోని కంట్రోల్ కేబుళ్లు, కొన్ని కీలకమైన వాల్వ్‌లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

అయితే, ప్లాంట్ సిబ్బంది, అక్కడే ఉన్న అగ్నిమాపక యంత్రాలు వెంటనే అప్రమత్తమై మంటలను అదుపులోకి తీసుకువచ్చాయి. దీంతో బాయిలర్లు, మెయిన్ టర్బైన్లు వంటి ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# బర్త్‌డే కేక్‌లో గుట్కా ప్యాకెట్..

## దేవనకొండలో కలకలం

**దేవనకొండ, మే 17 ( ప్రజారి పబ్లిక్ న్యూస్):** దేవనకొండ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న బెంగళూరు బేకరీలో కల్తీ కేక్ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బర్త్‌డే వేడుకల కోసం చిన్నా అనే వ్యక్తి రెండు కిలోల కేక్ కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్లగా, కేక్ కట్ చేసే సమయంలో అందులో గుట్కా ప్యాకెట్లు కనిపించాయని బాధితుడు తెలిపాడు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాధితుడు వెంటనే బేకరీకి వెళ్లి విచారణ చేయగా, కేకులు తయారు చేసే గదిలో గుట్కా ప్యాకెట్లు, మద్యం సీసాలు, సిగరెట్ ప్యాకెట్లు కనిపించినట్లు ఆరోపించాడు. అలాగే గది పరిశుభ్రత లేకుండా అత్యంత అస్వచ్ఛంగా ఉండటంతో పాటు కుళ్లిపోయిన గుడ్లు, వాడిపోయిన ఆయిల్, వివిధ రకాల క్రీములు, గుట్కా ఉమ్ములతో పరిస్థితి దారుణంగా ఉందని వెల్లడించాడు. ఈ ఘటనపై షాప్ యజమాని భరత్ స్పందిస్తూ "ఇది అనుకోకుండా జరిగిన తప్పు, ఇకపై ఇలా జరగకుండా చూస్తాను"



అని చెప్పినట్లు సమాచారం. అయితే ప్రజల ఆరోగ్యాలతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితుడు మండిపడ్డాడు. వెంటనే కర్నూలు ఫుడ్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్, సీఐ వేణుగోపాల్‌కు సమాచారం అందించగా, స్థానిక కానిస్టేబుల్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ నిర్వహించి షాపును తాత్కాలికంగా మూసివేశారు. పిల్లలు ఎక్కువగా ఇలాంటి ఆహార పదార్థాలను ఇష్టంగా తింటున్న సమయంలో, కేక్‌లలో గుట్కా ప్యాకెట్లు కనిపించడం ఆందోళన కలిగిస్తోందని



స్థానికులు పేర్కొన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని బేకరీని సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మైనర్ల డ్రైవింగ్ అరికట్టేందుకు పోలీసుల హెచ్చరిక

### మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు జైలు శిక్ష: సీఐ వేణుగోపాల్

**దేవనకొండ, మే 17( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** దేవనకొండ మండలంలోని మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని దేవనకొండ సీఐ వేణుగోపాల్ హెచ్చరించారు.



ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల మైనర్లు అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బైక్‌లు, స్కూటీలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహనం యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. అలాగే తల్లిదండ్రులకు రూ.10 వేల జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, అతివేగంగా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు.

పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. చిన్న వయసులో వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను తగ్గించగలమని సీఐ వేణుగోపాల్ తెలిపారు. దేవనకొండ ప్రాంతంలో ట్రాఫిక్ నియమాల అమలులో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు.

## బోయకొండపై అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ

**చౌడేపల్లి ప్రతినిధి మే 17 రిపబ్లిక్ న్యూస్**



శక్తి క్షేత్రం బోయకొండ పై ఆదివారం భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది వేసవి సెలవులు కావడంతో రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడు తెలంగాణ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు బోయకొండకు తరలివచ్చారు ఉదయం నుంచి సాయంత్రం వరకు అమ్మవారి క్యూ లైన్ లన్నీ భక్తులతో కిటకిట లాడాయి ముఖ్యంగా కొండపైకి వాహన రాకపోకలు ఇబ్బందికరంగా మారాయి కొన్నదినాన్ని పురస్కరించుకొని ఆలయ పేద పండితులు అర్చకులు అమ్మవారిని వివిధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఏకాంబరం యాత్రికుల వసతులను సమకూర్చారు ఆలయ అధికార అర్చక సిబ్బంది సేవలందించారు చౌడేపల్లి ఎస్ఐ చిన్న రెడ్డప్ప కొండపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు అదేవిధంగా వాహన రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## హెచ్ఐవి తో జీవిస్తున్న వారిని ఆదరించండి

### ఇంచార్జి డి ఎమ్ హెచ్ ఓ డా. శ్రీనివాస రెడ్డి పిలుపు




**అనంతపురం వైద్యం, మే 17,( రిపబ్లిక్ న్యూస్ ):**హెచ్ఐవి తో జీవిస్తున్న వారిని ఆదరించాలని ఇంచార్జి డి ఎమ్ హెచ్ ఓ డా. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్ తో మరణించిన కుటుంబాలకు సంఘీభావం తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మే నెల మూడో ఆదివారాన్ని అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే గా పాటించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.

**హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారి పట్ల వివక్ష చూపరాదు**

ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి తో పోరాడిన వారిని స్మరించుకునేందుకు హెచ్ఐవితో జీవిస్తున్న వారి పట్ల వివక్షను రూపుమాపేందుకు అలాగే హెచ్ఐవి నియంత్రణలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకునేలా జాగృతం చేసేందుకు ఈ అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ డే నాడు ప్రతి ఒక్కరూ ప్రతిన పూనాలని కోరారు. అలాగే హెచ్ఐవితో జీవిస్తున్న వారి పట్ల ఎటువంటి వివక్ష చూపరాదని తెలిపారు. హెచ్ఐవి తో మరణించినవారికి సంఘీభావంగా జరిపే ఈ క్యాండిల్ లైట్ ర్యాలీని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం ఆవరణలో ఆయన పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద ప్రారంభమై, తెలుగు తల్లి విగ్రహం మీదుగా సాగి తిరిగి డి ఎం హెచ్ ఓ కార్యాలయం వద్ద ముగిసింది. ఈ కార్యక్రమం లో డెమో నాగరాజు, హెచ్ ఈ ఓ గంగాధర్, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ ఈవి రమణ, సిబ్బంది నారాయణ స్వామి, అనంత నెట్వర్క్ వీరాంజనేయులు, సి ఎస్ సి పి సి రమేష్, ఈశ్వరయ్య, టిఐ పిసి నరేష్, సురేష్, లింక్ వర్కర్ స్కీమ్ సిబ్బంది హుసేన్, శ్రీరాములు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## నరసరావుపేట డీఎస్పీకి తన పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని

**నరసరావుపేటమే 17,( రిపబ్లిక్ న్యూస్ ):**

మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని తన పాస్‌పోర్ట్‌ను నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో అప్పగించారు. తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు విధించిన షరతుల మేరకు ఆమె ఈ చర్య తీసుకున్నారు. ఆదివారం నాడు ఆమె డీఎస్పీ కార్యాలయానికి వచ్చి పాస్‌పోర్ట్‌ను



పోలీసులకు అందజేశారు. వివరాల్లోకి వెళితే, చిలకలూరిపేటకు చెందిన టీడీపీ నేత పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యడ్లపాడు పోలీసులు విడదల రజిని, ఆమె అనుచరులపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసులో అరెస్టు కాకుండా ఉండేందుకు రజిని హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఆమె విదేశాలకు వెళ్లకుండా పాస్‌పోర్ట్‌ను తక్షణం పోలీసులకు అప్పగించాలని షరతులతో కూడిన ఆదేశాలు జారీ చేసింది.

## రాయలసీమ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన వెంకటప్ప నాయుడు

### వెంకటప్ప నాయుడు 18వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

### వెంకటప్ప నాయుడు ఆశయాల సాధనకే నా రాజకీయ జీవితం: రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**దేవనకొండ, మే 17( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):-** దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన ప్రముఖ టీడీపీ నేత, ప్రజానాయకుడు కీ.శే. కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు గారి 18వ వర్ధంతి సందర్భంగా రాయలసీమ వ్యాప్తంగా అభిమానులు, నాయకులు, గ్రామ ప్రజలు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించిన అభిమానులు, వెంకటప్ప నాయుడు గారి సేవలను స్మరించుకున్నారు. ప్రజల కోసం జీవితాంతం పోరాడిన నాయకుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు. రాయలసీమ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన నాయకుడిగా వెంకటప్ప నాయుడు గారు గుర్తింపు పొందారని పలువురు నేతలు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండే ధైర్య వంతుడైన నాయకుడిగా ఆయన పేరు చిరస్థాయిగానిలిచిందన్నారు. నాలుగు దశాబ్దాల పాటు ప్రజల మధ్యే ఉంటూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేశారని కొనియాడారు.



సామాన్య కుటుంబం నుంచి ఎదిగి బీసీ వర్గాలకు బలమైన స్వరంగా నిలిచారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ప్రజా నాయకుడిగా వెంకటప్ప నాయుడు గారు ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అభిమానులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారని గుర్తుచేశారు.

రాజకీయాల్లో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన నిరంతరం కృషి చేశారని తెలిపారు. గ్రామ ప్రజలకు న్యాయం చేయాలనే సంకల్పంతో ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలిచేవారని అన్నారు. వెంకటప్ప నాయుడు పేరు వినగానే ప్రత్యర్థులు సైతం గౌరవంతో స్పందించే వారని అభిమానులు గుర్తు చేసుకున్నారు. ధైర్య సాహసాలతో ముందుకు సాగిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గౌరవం ఉందన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచి అందరి అభిమానాన్ని పొందారని పేర్కొన్నారు. ఎవరైనా సమస్యతో వస్తే వెంటనే స్పందించి సహాయం చేసేవారని గ్రామ ప్రజలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కుమార్తె కప్పట్రాళ్ల బొజ్జమ్మ భావోద్వేగంగా మాట్లాడుతూ, "నా తండ్రి మరణం నాకు జీవితపాఠాలు నేర్పింది. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆయన ఆశయాలను సాకారం చేయడమే నా లక్ష్యం" అని తెలిపారు. "ఆయన చూపిన మార్గంలోనే నడుస్తూ ప్రజలకు సేవ చేయడమే ఆయనకు నిజమైన నివాళి" అని ఆమె పేర్కొన్నారు. తండ్రి ఆశయాల సాధనకే తన రాజకీయ జీవితం అంకితం అయిందని స్పష్టం చేశారు. "మీ ఆశయాలు, మీ పోరాటం, మీరు చూపిన దారి ఎప్పటికీ మాకు స్ఫూర్తిగా నిలుస్తాయి" అంటూ వెంకటప్ప నాయుడు గారికి ఘన నివాళు లర్పించారు. యువత రాజకీయాల్లో సేవాభావంతో ముందుకు రావాలని వెంకటప్ప నాయుడు జీవితం ప్రేరణనిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు. నేటి తరానికి ఆయన ఆశయాలు,

సేవా తత్వం మార్గదర్శకమని తెలిపారు. భౌతికంగా ఆయన లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అభిమానులు భావోద్వేగంగా స్మరించుకున్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా ఆయన సేవలను ఎప్పటికీ మరవలేమని అన్నారు. వర్ధంతి కార్యక్రమంలో స్థానిక నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో కొనసాగింది.

## విద్యే సమాజ అభివృద్ధికి బలమైన ఆయుధం

### విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి -బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పిలుపు

**అనంతపురం ప్రతినిధి, మే 17,(రిపబ్లిక్ న్యూస్):** విద్యే సమాజ అభివృద్ధికి బలమైన ఆయుధమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. ఆదివారం అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో కురుబ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కురుబ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి సవిత చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

**విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలి**

ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయ సంఘాలు, విద్యా సంఘాలు ఐక్యతతో ముందుకు రావడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివి



ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. "ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్, డాక్టర్ వంటి ఉన్నత లక్ష్యాలను సాధించే సత్తా మన పిల్లల్లో ఉంది" అని మంత్రి సవిత అన్నారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మరింత కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతూ, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు సూచిస్తూ, పిల్లలపై ఒత్తిడి చేయకుండా వారి ఆసక్తులు, నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసి, విద్యపై దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. నాణ్యమైన భోజనం, డిజిటల్ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజన పథకం వంటి సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. "తల్లికి వందనం", విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాల ద్వారా విద్యార్థులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. అలాగే సివిల్ సర్వీసుల కోచింగ్‌కు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**12 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు**

అనంతరం ఎస్.ఆర్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలల్లో మెరిట్ సాధించిన 12 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ప్రోత్సాహక నగదును మంత్రి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 580కు పైగా మార్కులు సాధించిన పదో తరగతి నలుగురు విద్యార్థులకు రూ.25 వేల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. అదేవిధంగా 508 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున ప్రోత్సాహకాలు అందించారు. ఈ రోజు ప్రతిభా అవార్డులు అందుకుంటున్న విద్యార్థులే రేపటి సమాజానికి ఆదర్శంగా నిలవాలి. ఉన్నత స్థానాలకు చేరుకుని తమ తల్లిదండ్రులు, గురువులు, సమాజానికి గర్వకారణంగా మారాలి" అని మంత్రి సవిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు, వివిధ విద్యా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువ సమ్మేళనం జయప్రదం చేయండి

**కోటప్పకొండలో జూన్ 1 నుంచి 5 వరకు రాష్ట్ర స్థాయి యువజన విద్యావైజ్ఞానిక సాంస్కృతిక సమ్మేళనం కె. శ్రీనివాసులు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 17)**
అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు కోటప్పకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యువజన విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

స్థానిక సీఆర్ భవన్‌లో ఏఐవైఎఫ్ నగర ముఖ్య నాయకుల సమావేశం నగర అధ్యక్షుడు బి. నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కె. శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 500 మంది యువత ఈ సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు.




యువతకు రాజకీయ అవగాహన పెంపుతో పాటు విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ ఎలా ఉండాలనే అంశాలపై సమ్మేళనంలో చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో యువత నిరుద్యోగ సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు.
ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, నిరుద్యోగ యువత సమస్యలపై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు ఈ సమ్మేళనం వేదిక కానుందని తెలిపారు. కర్నూలు జిల్లా నుంచి అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.
ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బి. సన్న, నగర నాయకులు అఖిల్, చంటి కాసిం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ దస్తగిరికి ఘన వీడ్కోలు

**దస్తగిరి సేవలు మరువలేనివి :- సిఐ వేణుగోపాల్**



**దేవనకొండ, మే 17( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ దస్తగిరికి బదిలీ సందర్భంగా ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని దస్తగిరి అందించిన సేవలను ప్రశంసించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ, ప్రజలతో సత్సంబంధాలు కలిగి పనిచేసిన ఆయన పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకొచ్చారని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో దస్తగిరి చేసిన సేవలు అభినందనీయమని అధికారులు కొనియాడారు. సహోద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించారని తెలిపారు. ఈ సందర్భంగా దస్తగిరిని శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. అనంతరం పుష్ప గుచ్ఛాలు అందించి ఆయన భవిష్యత్ సేవలకు శుభాకాంక్షలు తెలిపారు. దస్తగిరి మాట్లాడుతూ దేవనకొండలో పనిచేసిన కాలం తన జీవితంలో మధురస్మృతిగా నిలిచిపోతుందని, పోలీస్ శాఖ తనపై ఉంచిన నమ్మకాన్ని ఎల్లప్పుడూ నిలబెట్టుకుంటానని అన్నారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దిన్నదేవరపాడు నుంచి భారీగా జనసేనలో చేరికలు

**చింతా సురేష్ బాబు సమక్షంలో 100 మంది యువకులు, పెద్దలు పార్టీలో చేరిక**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 17)**
కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం దిన్నదేవరపాడు గ్రామానికి చెందిన పలువురు యువకులు, పెద్దలు జనసేన పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన బి. చిత్రసేనుడు, బి. శ్రీనివాసులు, బి. శివకుమార్, ఎం. శ్రీను, బి. రాము, బి. రమేష్, బి. శేషు కుమార్, బి. జయన్న మరియు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో దాదాపు 100 మంది జనసేన పార్టీ సిద్ధాంతాలు, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమం స్థానిక బిర్లా కాంపౌండ్‌లోని సాయి వసంత్ కాంప్లెక్స్‌లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించబడింది. ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ మరియు పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతా సురేష్ బాబు సమక్షంలో కొత్త సభ్యులకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన కుమ్మరి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీబీవీ సుబ్బయ్య, కోడుమూరు నియోజకవర్గ నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్, దిన్నదేవరపాడు లక్ష్మన్న, కృష్ణ బాబు, దేవమాడ జాన్, ఆకెపోగు విజయకుమార్‌తో పాటు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా బియ్యం పట్టివేత

**16 టన్నుల బియ్యం స్వాధీనం -డ్రైవర్ అరెస్ట్ .. మరో నిందితుడు పరారీ**

**శ్రీ సత్యసాయి /హిందూపురం క్రైమ్, మే 17,(రిపబ్లిక్ న్యూస్):**
అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. ఆదివారం ప్రభుత్వ పౌర సరఫరాల (పీడీఎస్) బియ్యాన్ని అక్రమంగా కర్ణాటక రాష్ట్రంలోని తుంకూరు ప్రాంతానికి తరలిస్తున్న వ్యక్తిని హిందూపురం రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. తనిఖీల్లో భాగంగా 16 టన్నుల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పోలీసులు ఒకరిని అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు వారు తెలిపారు. హిందూపురం రూరల్ సీఐ సి.ఆంజనేయులు ఆదివారం వెల్లడించిన వివరాల మేరకు.. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ ఐపీఎస్ ఆదేశాలు, డీఎస్పీ కేవీ మహేష్ పర్యవేక్షణలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో అక్రమంగా బియ్యం తరలిస్తున్నారనే సమాచారం అందడంతో హిందూపురం మండలం మనేసముద్రం గ్రామ సమీపంలో పోలీసులు కాపుకాసి తనిఖీలు నిర్వహించారు. ఉదయం 10 గంటల సమయంలో ఏపీ39.టీఎన్3414 నంబరు గల ఐచర్ వాహనాన్ని తనిఖీ చేయగా భారీగా పీడీఎస్ బియ్యం బస్తాలు బయటపడ్డాయి. పౌర సరఫరాల డిప్యూటీ తహసీల్దార్ హారతి, వీఆర్వోల సమక్షంలో బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు 50 కేజీల బియ్యం సంచులు 294,25 కేజీల బియ్యం సంచులు 52 మొత్తం బియ్యం 16 వేల కేజీలు (16 టన్నులు)స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమందేపల్లి గ్రామానికి చెందిన కొత్త అంకన్న కుమారుడు మహేష్ (26), కురుబ రామకృష్ణప్పలపై కేసు నమోదు చేశారు. డ్రైవర్ మహేష్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా, రామకృష్ణప్ప పరారీలో ఉన్నట్లు తెలిపారు. అతడిని త్వరలో అదుపులోకి తీసుకుని ఈ అక్రమ రవాణా వెనుక ఉన్న ముఠా వివరాలను వెలికితీస్తామని పోలీసులు పేర్కొన్నారు. అక్రమ రవాణాను అడ్డుకుని భారీ మొత్తంలో బియ్యం పట్టుకున్న సీఐ ఆంజనేయులు, పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ సి.ఆంజనేయులు, ఎస్ఐ ఎ.లక్ష్మీనారాయణ, హెడ్ కానిస్టేబుల్ ఈ.శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు బి.రవి, గిరి ప్రసాద్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.



## కర్నూలులో విజయవంతంగా "తాలీమ్-ఎ-హునర్" టాలెంట్ పరీక్ష నిర్వహణ

**మైనార్టీ విద్యార్థులకు కార్పొరేట్ ఇంటర్‌తో పాటు జేఈఈ, నీట్, ఈఏపీసెట్ కోచింగ్ జిల్లాలో 910 మంది విద్యార్థుల హాజరు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 17)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ జనాబ్ షేక్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి జనాబ్ ఎన్.ఎం.డి. ఫరూక్ సహకారంతో, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టితో ప్రారంభించిన తొలి పైలట్ ప్రాజెక్ట్ "తాలీమ్-ఎ-హునర్" టాలెంట్ పరీక్ష కర్నూలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించబడింది.
ఈ కార్యక్రమం ద్వారా ఎంపికైన మైనార్టీ విద్యార్థులకు రెండు సంవత్సరాల కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు హాస్టల్ సౌకర్యం, అలాగే జేఈఈ, నీట్, ఈఏపీసెట్ తదితర పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు.



రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7,392 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకాగా, కర్నూలు జిల్లాలో 910 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాలోని ఉస్మానియా కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల పట్టణ నమూనా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.
ఉస్మానియా కళాశాల ప్రిన్సిపాల్, తాలీమ్-ఎ-హునర్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ సయ్యద్ సమీఉద్దీన్ ముజమ్మిల్ మాట్లాడుతూ, మొత్తం 910 మంది విద్యార్థుల్లో కేవలం 85 మంది మాత్రమే గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సూపరింటెండెంట్ ఇన్‌స్పెక్టర్ & ఆడిటర్ ముక్తార్, అదోని వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ సుహైల్ తదితర అధికారులు పరీక్షా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా విజయవంతంగా పరీక్షలను నిర్వహించారు

## పరంజ్యోతి రావుకు రాజ్యాంగ పుస్తకంతో ఘన నివాళి

**"సకల సమస్యలకు ఏకైక పరిష్కారం మన భారత రాజ్యాంగం" పుస్తకావిష్కరణ**

**జూపూడి ప్రభాకర్ రావు సమక్షంలో ఆవిష్కరించిన సహచరులు**



**కొత్తగూడెం ప్రతినిధి, మే 17,(రిపబ్లిక్ న్యూస్):** ప్రముఖ దళిత నాయకుడు, కొత్తగూడెం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, మహానాడు వ్యవస్థాపక సభ్యుడు, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా సేవలందించిన దివంగత గిడ్ల పరంజ్యోతి రావు 11వ రోజు దినకార్య కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పరంజ్యోతి రావు సహచర మిత్రులు ఆయన జ్ఞాపకార్థం "సకల సమస్యలకు ఏకైక పరిష్కారం మన భారత రాజ్యాంగం" అనే సంక్షిప్త పుస్తకాన్ని ప్రచురించి ఆయనకు అంకితమిచ్చారు. ఈ పుస్తకాన్ని మాజీ శాసనమండలి సభ్యుడు, మాల మహానాడు పూర్వ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్ రావు సమక్షంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు దళిత ఉద్యమ నాయకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొని గిడ్ల పరంజ్యోతి రావు సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. రాజ్యాంగ విలువల పరిరక్షణకు ఆయన నిరంతరం కృషి చేశారని, దళితుల హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన నాయకుడిగా నిలిచిపోయారని కొనియాడారు. పరంజ్యోతి రావు ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని, రాజ్యాంగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని వక్తలు పేర్కొన్నారు.

# మహిళా శక్తి వికాసానికి సేవికా సమితి శిక్షావర్గం

**యువతులకు యుద్ధ కళలు, యోగాలో శిక్షణ -దేశ నిర్మాణంలో మహిళల పాత్ర పెంపే లక్ష్యం**






**అనంతపురం సంక్షేమం, మే 17,( రిపబ్లిక్ న్యూస్ ):**
మహిళా శక్తి వికాసమే దేశాభివృద్ధికి బలమైన పునాది అనినిర్వాహకులు వ్యాఖ్యానించారు. రాష్ట్ర సేవికాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రవేశ శిక్షా వర్గం ఆదివారం విజయవంతంగా ముగిసింది. మే 2 నుంచి 17 వరకు 15 రోజుల పాటు అనంతపురం నగరంలోని శ్రీ వివేకానంద జూనియర్ కాలేజీలో ఈ శిక్షావర్గాన్ని నిర్వహించారు. ముఖ్య వక్తలుగా అఖిల భారత గోష్ ప్రముఖ్ మానవీయ కిలంబి పంకజవల్లి హాజరయ్యారు.

**యువతులు ధైర్యసాహసాలతో ముందుకు సాగాలి**

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మహిళలు మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారై దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలనే లక్ష్యంతో శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో యువతులు, మహిళలకు కరాటే, కర్రసాము, యుద్ధ కళలతో పాటు యోగ వంటి మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే అంశాలలో ప్రత్యేక శిక్షణ అందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి సుమారు 50 మంది యువతులు, మహిళలు పాల్గొని శిక్షణ పొందారు. శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా శిక్షణ సాగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. శిక్షావర్గం ముగింపు సందర్భంగా పాల్గొన్న వారు వివిధ యుద్ధ కళల ప్రదర్శనలు నిర్వహించి ఆకట్టుకున్నారు. మహిళా శక్తి సమాజాభివృద్ధికి ప్రధాన బలమని, యువతులు ధైర్యసాహసాలతో ముందుకు సాగాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888
సోమవారం 18 మే 2026

# వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి కన్నుమూత

## నేడు కర్నూలులో అంత్యక్రియలు

**కర్నూలు మే 17 రిపబ్లిక్ (న్యూస్)**




విశ్వహిందూపరిషత్ (వీహెచ్‌పీ) రాష్ట్ర అధ్యక్షుడు, కర్నూలు నగరవాసి నందిరెడ్డి సాయిరెడ్డి (75) కన్నుమూశారు. నెల రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన శనివారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు. అభిమానులు, వీహెచ్‌పీ కార్యకర్తల సందర్శనార్థం ఆయన భౌతికకాయాన్ని కర్నూలులోని చైతన్యపురి కాలనీలో స్వగృహంలో సోమవారం ఉదయం 9 గంటల వరకు ఉంచుతారని, తదనంతరం అంతిమయాత్ర ప్రారంభించి, పాతనగరంలోని జమ్మిచెట్టు వద్ద ఉన్న హరిశ్చంద్ర ఘాట్‌లో కుటుంబ సభ్యులు అంతిమ సంస్కారాలు నిర్వహిస్తారని వీహెచ్‌పీ రాష్ట్ర మీడియా కన్వీనర్ మాళిగి భానుప్రకాశ్ తెలిపారు. వీహెచ్‌పీలోకి 2012లో ప్రవేశించిన సాయిరెడ్డి... 2015లో దక్షిణాంధ్ర ప్రాంత కార్యాధ్యక్షుడి(రాష్ట్ర అధ్యక్షుడు)గా నియమితులై రాష్ట్రవ్యాప్తంగా వీహెచ్‌పీ కార్యక్రమాలను ఉధృతం చేశారు. బజరంగ్‌దళ్‌లో ఆయాం ప్రభారిగా ఉంటూ యువతను ఉత్సాహపరుస్తూ వీరహనుమాన్ విజయయాత్రలు, అభ్యాస వర్గలు, ర్యాలీలు, ధర్నాలు చేపట్టి.. హిందూ ధర్మ ప్రచారంలో కీలక పాత్ర పోషించారు. కర్నూలులో జి. పుల్లారెడ్డి సేవలను ఆదర్శంగా తీసుకుని ఆయన వీహెచ్‌పీలో అనేక కార్యక్రమాలు చేపట్టారు.

# ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని 5 లక్షల టోకరా!

### రాని జాబ్.. డబ్బులూ తిరిగివ్వని మోసగాళ్లు

### ఇద్దరు అన్నాచెల్లెళ్లపై పోలీసులకు బాధితుల ఫిర్యాదు

### కర్నూలు జిల్లాలో వెలుగు చూసిన ఘటన

**ఆదోని మే 17 రిపబ్లిక్ (న్యూస్)**



పభుత్వ ఉద్యోగం పేరుతో ఇద్దరు అన్నాచెల్లెళ్లు ఓ వ్యక్తికి రూ.50 లక్షల టోకరా వేశారు. గ్రూపు-2 పరీక్ష రాసినా.. వారు చెప్పిన విధంగా ఎక్సైజ్ ఎస్ఐ ఉద్యోగం రాకపోవడంతో పాటు, ఇచ్చిన డబ్బులు కూడా తిరిగివ్వలేదు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు.. తాజాగా పోలీసులను ఆశ్రయించడంతో ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కర్నూలు జిల్లా ఆదోని మండలం మాంత్రికి గ్రామానికి చెందిన తలారి విశ్వనాథ్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి, ప్రభుత్వ ఉద్యోగం కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. భరత్, శ్రావణి అనే ఇద్దరు అన్నాచెల్లెళ్లు కర్నూలులో ఓవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు క్వారీలు నడుపుతుంటారు. మరోవైపు భరత్ హైదరాబాద్‌లో, శ్రావణి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కూడా చేస్తుంటారు. ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని, ఎవరైనా ఉంటే చెప్పాలని వారు తమకు డ్రైవర్‌గా పనిచేసే వెల్దుర్తికి చెందిన సొట్ట కృష్ణకు చెప్పారు. దీంతో తమ బంధువైన ధనేశ్వరి భర్త విశ్వనాథ్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడని కృష్ణ వారికి చెప్పారు. దీంతో ఆ అన్నాచెల్లెళ్లు.. విశ్వనాథ్ దంపతులను 2023లో కర్నూలులో కలిశారు. అప్పటికే గ్రూపు-2 నోటిఫికేషన్ జారీ కావడంతో విశ్వనాథ్‌కు ఎక్సైజ్ ఎస్ఐ ఉద్యోగం ఇప్పిస్తామని, రూ.కోటి ఇవ్వాలని అడిగారు. చివరకు రూ.50 లక్షలు ఇవ్వడానికి విశ్వనాథ్ దంపతులు ఒప్పుకున్నారు. పొలాలు, బంగారం అమ్ముకుని మరీ రెండు విడతల్లో రూ.30 లక్షలు, రూ.20 లక్షలు ఇచ్చారు. 2023లో విశ్వనాథ్ గ్రూపు-2 పరీక్షలు రాయగా.. 2025లో ఫలితాలు వచ్చాయి. అయితే ఉద్యోగం రాలేదని విశ్వనాథ్ దంపతులు భరత్, శ్రావణిని ప్రశ్నించారు. దీంతో తాము తీసుకున్న డబ్బులు తిరిగిస్తామని చెప్పి.. ఖాళీ చెక్కులు, ప్రామిసరి నోట్లు రాసిచ్చారు. అయితే రోజులు గడుస్తున్నా స్పందించకపోవడంతో బాధితులు ఆదివారం రాత్రి పెద్దతుంబళం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విద్యాశ్రీ తెలిపారు.

# ఎయిడ్స్‌తో జీవిస్తున్న వారిపై వివక్షను రూపుమాపాలి

## జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, డాక్టర్ అనుపమ జేమ్స్

**శ్రీ సత్యసాయి ప్రతినిధి, మే 17,(రిపబ్లిక్ న్యూస్):**




జిల్లా వైద్య ఆరోగ్య శాఖ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం "అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యాంజలి దినం" ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్ కారణంగా మరణించిన వారికి నివాళులర్పిస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నుంచి వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి తిరిగి కార్యాలయం వరకు చేరుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు సంఘీభావం తెలిపారు.

**హెచ్ఐవి ఎయిడ్స్ తో వారికి మేమున్నామనే భరోసా**

ఈ సందర్భంగా డాక్టర్ అనుపమ జేమ్స్ మాట్లాడుతూ "అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యాంజలి దినం" 1983లో ప్రారంభమై ప్రతి సంవత్సరం మే నెల మూడో ఆదివారం ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడుతోందన్నారు. ప్రస్తుతం 115 దేశాలలో సుమారు 1,200 కమ్యూనిటీ సంస్థలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయని తెలిపారు.

ఈ సంవత్సరం 43వ అంతర్జాతీయ ఎయిడ్స్ దీపస్మృత్యాంజలి దినోత్సవాన్ని "వారసత్వాన్ని వెలిగించండి మేము గుర్తుంచుకుంటాం, అవగాహనతో ముందుకువెళ్తాం, చర్య తీసుకుంటాం"అనే నినాదంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా హెచ్ఐవి ఎయిడ్స్ తో మరణించిన వారికినివాళులర్పించడం, వారి కుటుంబాలకు హెచ్ఐవి ఎయిడ్స్ తో జీవిస్తున్న వారికి మేమున్నామనే భరోసా ఇవ్వడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. సమాజంలో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన పెంపొందించడం, కళంకం, వివక్షను తొలగించడం, హెచ్ఐవి ఎయిడ్స్ తో జీవిస్తున్న కోట్లాది మందికి సంఘీభావం తెలపడం ఈ కార్యక్రమంలక్ష్యమన్నారు.

**బాధితులు ఏ ఆర్ టి కేంద్రాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం**

ఈ సందర్భంగా హెచ్ఐవీ ఎయిడ్స్ నియంత్రణ జిల్లా సూపర్వైజర్ జి.వి.రమణమాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 2,34,000 మందికి పైగా హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులు ఏ ఆర్ టి కేంద్రాల ద్వారా ఉచిత మందులు తీసుకుంటూ సంపూర్ణ ఆరోగ్యంతో జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ద్వారా ఉచిత వైద్య సేవలు, చికిత్స, ఔషధాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.శ్రీ సత్యసాయి జిల్లాలో సుమారు 10,490 మంది హెచ్ఐవి ఎయిడ్స్ తో ఉన్నట్లు గుర్తించగా, వారిలో 7,110 మంది క్రమం తప్పకుండా ఏ ఆర్ టి మందులు వినియోగిస్తున్నారని తెలిపారు. జిల్లాలో 2 ఏ ఆర్ టి కేంద్రాలు మరియు 8 లింక్ ఏ ఆర్ టి కేంద్రాలు పనిచేస్తున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ద్వారా పలు సంక్షేమ పథకాల కింద హెచ్ఐవి ఎయిడ్స్ తో జీవిస్తున్న వారికి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సునీల్, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ అధికారులు శివరాం, వన్నప్ప, మడకశిర ఐ సి టి సి కౌన్సిలర్ నరసింహులు, లింక్ వర్కర్స్ ప్రోగ్రామ్ రమేష్ యాదవ్, దిశ లెడ్ పీయూ పెనుకొండ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు, పాజిటివ్ నెట్‌వర్క్ ప్రతినిధులు రామాంజనేయులు, రాంబాబు, జోనల్ సూపర్వైజర్ వెంకట్, ఎంఈఏ పనిరాజ్, ఎస్ఎంఎస్ ధర్మవరం సిబ్బంది, వీఎంఎం, జనజాగృతి కదిరి సిబ్బంది, ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థల సిబ్బంది పాల్గొని సంఘీభావం తెలిపారు.

# అడవి పందుల దాడిలో గాయపడ్డ చిన్నారులు.

**రైల్వే కోడూరు మే 17 రిపబ్లిక్ న్యూస్.**

ఓబులవారిపల్లి మండలం జీవిపురం ఉదయం అడవి పందుల దాడిలో ఇద్దరు చిన్నారులు ఒక యువకుడు తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు ఆదివారం తెలిపారు, ఉదయం 6 గంటలకు బహిర్భూమికి వెళ్లిన చిన్నారులు 9 సంవత్సరాల హేమంత్ 13 సంవత్సరాల రూపాస్ మరియు 30 సంవత్సరాల వయసు కలిగిన మహేష్ అడవి పందుల దాడిలో తీవ్రోగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు, అఖిలభారత అంబేద్కర్ సేన పెంచలయ్య, మరియు అఖిలభారత అంబేద్కర్ సేవాసమితి కన్వీనర్ మల్లికార్జున పోలమరెడ్డి ఆదివారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జతగాత్రులను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగినది ఈ సందర్భంగా వారు ఇరువురు మాట్లాడుతూ అటవీ శాఖ అధికారుల బాధ్యతారాహిత్యం, విధుల నిర్వహణలో వైఫల్యమే అడవి మృగాల దాడికి కారణం అన్నారు, జిల్లా కలెక్టర్ ఓబులవారిపల్లె తాహసీల్దారు అడవి



మృగాల దాడి పై స్పందించి గాయపడిన జీవీపురం ఎస్సీ కాలనీ వాసులకు వెంటనే మెరుగైన వైద్యం అందేటట్లు మరియు ప్రభుత్వ సహాయం కూడా అందేటట్లు ఆదేశాలు జారీ చేసి విధులలో వైఫల్యం చెంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అటవీ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అఖిలభారత అంబేద్కర్ సేన మరియు అఖిలభారత అంబేద్కర్ సేవాసమితి



అటవీ ప్రాంతానికి చాలా దగ్గరగా ఉంటున్న జీ.వి. పురం ఎస్సీ కాలనీలో అడవి పంది జీవి పురం ఎస్సీ కాలనీవాసులను చిన్న పిల్లలను దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన చోటు చేసుకోవడంతో జీవి పురం ఎస్సీ కాలనీవాసులు మరియు దాడిలో గాయపడిన క్షతగాత్రుల బంధువులు తల్లిదండ్రులు తీవ్రమైన భయానికి ఆందోళనకు గురికావడం జరిగినది..



ఈ దురదృష్టకరమైన సంఘటనకు కూడా అటవీ శాఖ అధికారులు స్పందించి క్షతగాత్రులకు భద్రతను కల్పించి మానసిక భరోసాను మెరుగైన వైద్యానికి సిఫారసు చేయలేదని విమర్శలు జీవిపురం గ్రామ ప్రజల నుండి వస్తున్నాయని తెలుస్తుంది.

ప్రజాధనాన్ని జీతాల రూపంలో తీసుకుంటూ కనీస భద్రత కూడా అటవీ శాఖ కల్పించకపోవడం శోచనీయం అన్నారు,

- **ఆ విభాగంలో సగం పోస్టులు ఖాళీ**
- **అమల్లోకి రాని ఇస్రో మాజీ చీఫ్ కె. రాధాకృష్ణన్ సిఫారసులు**
- **తరచూ పోటీ పరీక్షల ప్రశ్నా పత్రాల లీకేజీలు**
- **వ్యవస్థను సరిదిద్దకుండా..తాత్కాలికి ఉపశమన చర్యలు**
- **ఆందోళనలో అభ్యర్థులు**

# నీట్ పై చిత్తశుద్ధేది?

**న్యూఢిల్లీ:** నీట్-యూజీ పేపర్ లీక్ వివాదం తర్వాత పరిపాలనా సంస్కరణలు ప్రారంభిం చినప్పటికీ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అగ్రస్థాయిలో తీవ్రమైన సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. 2024 పేపర్ లీక్ తర్వాత, ఏజెన్సీలో 16 కొత్త సీనియర్ పదవులను సృష్టించారు, కానీ వీటిలో సగం పదవులు ఖాళీగానే ఉన్నాయి. ఇటీవల 2026 నీట్-యూజీ పేపర్ లీక్ తర్వాత, కేంద్ర ప్రభుత్వం నలుగురు కొత్త సీనియర్ అధికారులను నియమించింది. కానీ ఇది ఏజెన్సీలో ఉన్న నిర్మాణాత్మక సవాళ్లను పూర్తిగా పరిష్కరిం చలేకపోతోంది.

### కొత్త అధికారులు వీరే


ప్రభుత్వం 1998 బ్యాచ్ ఇండియన్ స్టాటిస్టికల్ సర్వీస్ (ఐఎస్ఎస్) అధికారిణి అనుజా బాపత్‌ను, 2004 బ్యాచ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్) అధికారిణి రుచితా విజయ్‌ను ఎన్టీఏ లో జాయింట్ సె క్రెటరీలుగా నియమించింది. అదనంగా 2013 బ్యాచ్ ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్ ) అధికారి ఆకాష్ జైన్ , ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ (ఐఏఅండ్ ఏఎస్) అధికారి ఆదిత్య రాజేంద్ర భోజ్‌గడియా కేంద్ర డిప్యుటేషన్‌పై జాయింట్ డైరెక్టర్లుగా నియమితులయ్యారు.

### రాధాకృష్ణన్ కమిటీ నివేదిక

2024 అక్టోబర్‌లో నీట్-యూజీ పేపర్ లీక్ వివాదం వెలుగులోకి వచ్చిన తర్వాత ఎన్టీఏ నిర్మాణంలో ప్రధాన మార్పులు జరిగాయి. ఇస్రో మాజీ చీఫ్ కె. రాధాకృష్ణన్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ ఈ ఏజెన్సీలో సమగ్ర సంస్కరణలను సిఫారసు చేసింది. ఆ సిఫారసుల ఆధారంగా ఎనిమిది డైరెక్టర్ , మరో ఎనిమిది జాయింట్ డైరెక్టర్ స్థాయి పోస్టులతో సహా మొత్తం 16 కొత్త పోస్టులను సృష్టించారు. ఎన్టీఏలో ఒక్కో డైరెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలో 10 ఫంక్షనల్ వర్టికల్స్‌ను ఏర్పాటు చేయడం, శాశ్వత , జవాబుదారీ సిబ్బంది వ్యవస్థను అభివృద్ధి చేయడంతో పాటు కాంట్రాక్ట్ ఉద్యోగులపై ఆధారపడటాన్ని తగ్గించడం వంటి అవసరాలను కూడా రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సు చేసింది.

### పోస్టులు ఖాళీ

ఈ ఏజెన్సీని పర్యవేక్షించడానికి ఒక బలమైన పాలక మండలిని ఏర్పాటు చేయాలని కూడా కమిటీ సిఫారసు చేసింది. అయితే, సంస్కరణల ప్రక్రియ ఆశించిన వేగంతో ముందుకు సాగలేదు. 2025




మార్చిలో రాజ్యసభకు అందించిన సమాచారం ప్రకారం, ఎనిమిది జాయింట్ డైరెక్టర్ స్థాయి పదవులలో మొదటి మూడు పోస్టుల్ని అర్చన శుక్లా, అమిత్ కుమార్ , శివాని (2024 డిసెంబర్ లో) పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత ఆకాష్ జైన్ , ఆదిత్య రాజేంద్ర భోజ్‌గడియా నియామకంతో మొత్తం ఐదు జాయింట్ డైరెక్టర్ పదవులు భర్తీ కాగా, మూడు ఖాళీగా ఉన్నాయి. ఇప్పటివరకు ఎనిమిది డైరెక్టర్ స్థాయి పదవులలో కేవలం మూడు మాత్రమే భర్తీ అయ్యాయి. సందీప్ కుమార్ మిశ్రా డిసెంబర్ 2024లో నియమితులయ్యారు, కాగా పవన్ కుమార్ శర్మ , విజయకుమార్ వినాయక్ రావు పాటిల్ మార్చి 2025లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఎన్టీఏ ఉన్నత పరిపాలనా నిర్మాణంలో 50 శాతం పోస్టులు ఖాళీగా ఉండటం ఆందోళన కలిగించే విషయమని నిపుణులు భావిస్తున్నారు, ప్రత్యేకించి ఈ సంస్థ నీట్, జేఈఈ దేశంలోని అత్యంత ముఖ్యమైన పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నందున ఇది మరింత ఆందోళన కలిగిస్తోంది.

### కాంట్రాక్ట్ ఉద్యోగులే బలహీనత

రాధాకృష్ణన్ కమిటీ తన నివేదికలో కాంట్రాక్ట్ ఉద్యోగులపై అధికంగా ఆధారపడటాన్ని ఏజెన్సీ యొక్క ప్రధాన బలహీనతగా గుర్తించింది . ఇది పరీక్షా విధానంలో అవకతవకలకు ఆస్కారం పెంచుతుందని హెచ్చరించింది. ఏజెన్సీ పరిపాలనా సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి ఇటీవలి నియామకాలు ఒక అవసరమైన చర్యగా పరిగణించబ డుతున్నప్పటికీ, ఖాళీ పోస్టులను భర్తీ చేయడంలో జరుగుతున్న జాప్యంతో కేంద్ర ప్రభుత్వం ,ఎన్టీఏ రెండింటికీ తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఎనిమిది ఖాళీ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది.

### కేంద్రం నిర్లక్ష్యం

కేంద్రప్రభుత్వంలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ గురించి పార్లమెంట్ లో చాలా సంవత్సరాలుగా ప్రస్తావన వస్తూనే ఉంది. కానీ ప్రభుత్వం స్పందించట్లేదు. పరీక్షల నిర్వహణ సకాలంలో సక్రమంగా జరగట్లేదు. ప్రభుత్వ శాఖల్లో లక్షలాది పోస్టులు ఖాళీగా ఉంటుండగా, మరోవైపు సిబ్బందిని ఉద్యోగ విరమణలు చేసుకోవాలని ప్రోత్సహిస్తోంది. తమకు అనుకూలమైన కీలకమైన స్థానాల్లో పోస్టుల్ని తమవారితో భర్తీ చేసేసి, కింది స్థాయి పోస్టులను కాంట్రాక్ట్ ఉద్యోగుల నియామకాలు చేయటానికి మాత్రమే చర్యలు తీసుకుంటోందని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇలాంటి బాధ్యత లేని నిర్ణయాలవల్లే తాము నష్టపోతున్నామని పోటీ పరీక్షలు రాసిన అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీట్-జేఈఈ పరీక్షలసన్నద్ధతపై కేంద్ర విద్యాశాఖ వ్యవహారశైలి మీద పలు అనుమానాలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి. లక్షలాది మంది అభ్యర్థుల జీవితాలతో చెలగాటమాడేలా ప్రశ్నాపత్రాలు లీకవుతున్నా, మరోసారి పరీక్షలు నిర్వహించటానికి మోడీ సర్కార్ శ్రద్ధ చూపుతుందే తప్ప, విద్యాశాఖలో ఉన్న లోపాల సవరణపై దృష్టిపెట్టడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఆవేదన, ఆందోళనలు వ్యక్తం చేస్తున్నా వాటిని పట్టించు కుంటున్న దాఖలాలు లేవు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# 'డార్లింగ్.. నీ కోసం పేపర్ లీక్ చేస్తా'.. విద్యార్థినితో ప్రొఫెసర్ ఆడియో లీక్

**ఢిల్లీ :** నీట్ పేపర్ లీక్ వ్యవహారం ఇప్పుడు దేశం మొత్తం తీవ్ర చర్చనీయాంశంగా మారిన వేళ.. ఈ ఘటనకు సంబంధించి అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా ఓ ప్రొఫెసర్.. ఒక విద్యార్థినితో మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియో లీక్ అయింది. అందులో ఆ విద్యార్థిని పట్ల అసభ్యకరంగా మాట్లాడిన ఆ ప్రొఫెసర్.. డార్లింగ్.. నీ కోసం పేపర్ లీక్ చేస్తా అంటూ పేర్కొనడం గమనార్హం. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు అతడిని అరెస్ట్ చేసి విచారణ జరుపు తున్నారు. దేశవ్యాప్తంగా సంచలనం రేపుతున్న నీట్ యూజీ పేపర్ లీక్ ఘటనలో దర్యాప్తు ముమ్మరం అయింది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన నిందితులను ఒక్కొక్కరుగా పోలీసులు అరెస్ట్ చేస్తున్నారు. నీట్ పేపర్ తయారీ దగ్గరి నుంచి.. లీక్ కావడం వరకు అన్ని స్థాయిల్లో అవకతవకలకు పాల్పడిన నింది తులను పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే చిన్న చిన్న ఆధారాలను కూడా వదలకుండా.. విచారణ జరుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పరీక్షలకు ముందు ఓ ప్రొఫెసర్ విద్యార్థినితో అసభ్యకరంగా





మాట్లాడినట్లు ఆరోపణలు రాగా.. విచారణ చేపట్టిన పోలీసులు ఆ ప్రొఫెసర్‌ను అరెస్ట్ చేశారు. అయితే ఈ ఘటన నీట్ పేపర్ లీకేజీకి సంబంధం లేకపోయినా.. విద్యార్థినిని వేధించడం, పేపర్ లీక్ చేస్తానని చెప్పడం వంటి వాటిపై దర్యాప్తు చేస్తున్నారు.

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఒక ప్రొఫెసర్.. విద్యార్థినిపై వేధింపులకు దిగాడు. ఫోన్‌లోనే అసభ్యకరంగా మాట్లాడుతూ.. ఆమెను తీవ్ర మానసిక వేదనకు గురి చేశాడు. లఖ్‌నవూ యూనివర్సిటీకి చెందిన 40 ఏళ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ పరమ్‌జిత్ సింగ్ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో.. దాని ఆధారంగా పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. బీఎస్సీ విద్యార్థినితో మాట్లాడిన పరమ్‌జిత్ సింగ్.. ఆమెను తన వద్దకు రప్పించుకునేందుకు అన్ని రకాల ప్రయ త్నాలు చేశాడు. అంతేకాకుండా డార్లింగ్.. నీకోసం పేపర్ లీక్ చేస్తా అంటూ ఫోన్ కాల్‌లోనే మాట్లాడటంతో వ్యాఖ్యలు చేశారు. అయితే ఎగ్జామ్స్‌కు ముందు తన వద్దకు రావాలని, తనను కలవాలని ఆ ప్రొఫెసర్.. విద్యార్థినిపై వేధింపులకు దిగాడు. అయితే తాను పరీక్షల కోసం బాగా చదువుకున్నానని.. సిలబస్ మొత్తం కూడా పూర్తి చేశానని ఆ విద్య?ర్థిని సమాధానం ఇచ్చింది. అయినప్పటికీ పరమ్‌జిత్ సింగ్ నుంచి ఆమెకు వేధింపులు ఆగలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆ యువతి.. లఖ్‌నవూ యూనివర్సిటీ అధికా రులకు పరమ్‌జిత్ సింగ్‌పై ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలోనే యూనివర్సిటీ అధికారులు ఇచ్చిన సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు.. పరమ్‌జిత్ సింగ్‌ను అరెస్ట్ చేశారు. మరోవైపు.. ఆ విద్యార్థిని కోసం పేపర్ లీక్ చేస్తానని ప్రొఫెసర్ చెప్పిన మాటలతో అలర్ట్ అయిన లఖ్‌నవూ యూనివర్సిటీ.. ఈ మొత్తం ఘటనపై నిజానిజాలు తేల్చేందుకు నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. అయితే అరెస్ట్ తర్వాత స్పందించిన పరమ్‌జిత్ సింగ్.. యూ నివర్సిటీ అంతర్గత రాజకీయాల్లో తనను ఇరికించి బలి పశువును చేశారని ఆరోపి ంచారు. గత కొన్ని రోజులుగా నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం దేశం మొత్తం తీవ్ర సం చలనం రేపుతున్న వేళ.. లఖ్‌నవూ యూ నివర్సిటీ ప్రొఫెసర్‌పై ఇలాంటి పేపర్ లీక్ ఆరో దుమారం రేపుతోంది.

# మోదీ అప్పీల్‌తో అధికారుల విదేశీ పర్యటనలపై గోవా సర్కార్ నిషేధం



**పనజి:** ప్రజలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన విజ్ఞప్తిపై బీజేపీ సారథ్యంలోని గోవా ప్రభు త్వం తక్షణ చర్యలు చేపట్టింది. ప్రభుత్వాధికారుల విదేశీ పర్యటనలపై నిషేధం విధించింది. ఇప్పటికే ప్రభుత్వ ఆమోదం లభించిన అన్ని విదేశీ పర్యటనలను రద్దు చేస్తున్నట్టు గోవా ముఖ్య మంత్రి ప్రమోద్ సావంత్ ప్రకటించారు. ఈమేరకు ప్రభుత్వ కార్యాలయాలకు ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకూ ఈ నిషేధం అమల్లో ఉంటుందని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పర్యాటక ప్రాంతం కావడంతో గోవాలోని పలు శాఖల అధికారులు తరచు స్టడీ టూర్స్ కోసం విదేశాలకు వెళ్తుంటారు. విదేశీ పర్యటనలకు టూరిజం శాఖ ఎక్కువ మొత్తాన్ని వెచ్చిస్తూ ఉంటుంది. సీనియర్ అధికారులు ఎక్స్‌పోలు, ట్రావెల్ మీట్స్ కోసం విదేశాలకు వెళ్తుంటారు. వ్యక్తిగత భద్రత సగానికి తగ్గింపుప్రధానమంత్రి పిలుపు మేరకు ప్రమోద్ సావంత్ తన భద్రతా కాన్వాయ్‌ను కూడా సగానికి సగం తగ్గించారు. ఎలక్ట్రానిక్ వాహనాల వినియోగానికి నిర్ణయం ఆదేశాలిచ్చారు.

# యూపీలో బుల్డోజర్ యాక్షన్... 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత షురూ




**లఖ్‌నవూ:** ఉత్తరప్రదేశ్‌లోని లఖ్‌నవూలో అక్రమ కట్టడాల కూల్చివేతకు యోగి ఆదిత్యనాథ్ సర్కార్ మరోసారి 'బుల్డోజర్ యాక్షన్'కు దిగింది. జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయం వెలుపల 240 లాయర్ ఛాంబర్ల కూల్చివేత పనులు అదివారంనాడు ప్రారంభం కావడంతో ఒకింత ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాత హైకోర్టు కాంప్లెక్స్, సెషన్స్ కోర్టు, రిజిస్ట్రీ కార్యాలయం, డీఎం కార్యాలయం సమీపంలోని అక్రమ కట్టడాలను బుల్డోజర్లతో తొలగిస్తున్నారు.

ఛాంబర్ల అక్రమ నిర్మాణాలపై ప్రజాప్ర యోజనాల వ్యాజ్యం దాఖలు కావడంతో వాటి కూల్చివేతకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. అక్రమ కట్టడాలను మున్సిపల్ కార్పొరేషన్ గుర్తించి వాటిపై గత మంగళవారంనాడు నోటీసులు అంటించింది. మే 16వ తేదీలోగా ఆక్రమ ణదారులు ఆ కట్టడాలను తొలగించాలని ఆదేశించింది. లాయర్ల నిరసన.. స్వల్పంగా లాఠీచార్జి స్వాస్థ్య భవన్ క్రాసింగ్ వద్ద కూల్చివేత డ్రైవ్ ప్రారంభం కావడంతో లాయర్లు నిరసనకు దిగారు. కూల్చివేతలను నిలిపివేయాలంటూ బుల్డోజర్లను అడ్డుకుని బైఠాయించారు. అఖండ రామాయణ పఠనం సాగించారు. ఆందో ళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీచార్జి జరిపారు. అనంతరం కూల్చి వేతల ప్రక్రియ ప్రారంభమైంది. నిరస నల్లో బ్రాహ్మణులపై పోలీసులు లాఠీలు ఝులిపించారని పలువురు లాయర్లు ఆరోపించారు .లఖ్‌నవూ సెషన్స్ కోర్టులో 27,000 మంది లాయర్లు ఉండగా, పరిమిత సంఖ్యలో మాత్రమే ఛాంబర్లు ఉన్నాయి. దీంతో రిజిస్ట్రీ కార్యాలయం మార్గంలోని ఒక డ్రైనేజీని ఆక్రమించి లాయర్లు ఛాంబర్లు నిర్మించినట్టు ఆరోపణలున్నాయి. అయితే నోటీసుల తర్వాత చాలామంది లాయర్లు తమ ఛాంబర్లను స్వచ్ఛందంగా తొలగించారు. కాగా, హైకోర్టు ఆదేశాల ప్రకారమే తాము అక్రమ కట్టడాల కూల్చివేతలు చేపట్టామని, తమకు సహకరించాల్సిందిగా లాయర్లను కోరామని, తగినంత పోలీసు బలగాలను మోహరించామని డీసీపీ (వెస్ట్) కమలేష్ దీక్షిత్ తెలిపారు.

# కాంగ్రెస్ ఆఫీస్‌లో విచిత్ర దొంగతనం.. ఐ లవ్ యూ అని రాసి వెళ్లిన దొంగలు

**ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో దొంగతనం జరిగింది. ఆఫీసులో ఏర్పాటు చేసిన నల్లాలకు ఉండే ట్యాప్‌లను దొంగలు ఎత్తుకెళ్లిపోయారు. అంతటితో ఆగకుండా అక్కడ ఐ లవ్ యూ అని రాసి వెళ్లారు. ఇక ఆ కాంగ్రెస్ ఆఫీసులో చోరీ జరగడం ఇది మూడోసారి కావడం గమనార్హం. పదే పదే తమ ఆఫీసులో దొంగతనం జరగడం పట్ల హస్తం పార్టీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఈ విచిత్ర దొంగతనం ఎక్కడ జరిగింది. ఆ సంగతులేంటో ఈ స్టోరీలో చూద్దాం.కొన్ని కొన్ని దొంగతనాలు చాలా వింతగా ఉంటాయి. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు.. భారీ దొంగతనానికి వచ్చి దొంగలు చిల్లర సామాన్లు ఎత్తుకుపోవడం మనం చూస్తూ ఉంటాం. ఇలాంటి దొంగతనాలు చూసినపుడు, వాటి గురించి విన్నప్పుడు అయ్యో అనడం మానేసి పొట్ట చెక్కలయ్యేలా నవ్వు వస్తుంటుంది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఓ దొంగతనం ఇప్పుడు ఇదే రకంగా మారింది. ఆఫీసులోని నల్లా ట్యాప్‌లు చోరీకి గురి కావడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపూర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ఈ వింత చోరీ జరిగింది. ఆఫీసులోని బాత్రూంలలో ఏర్పాటు చేసిన 72 స్టీల్ నల్లా ట్యాప్‌లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. అయితే ఇప్పటికే ఈ ఆఫీసులో రెండు సార్లు దొంగతనాలు జరిగాయని.. ఇప్పుడు జరగడం ముచ్చటగా మూడోసారి అని కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పారు. అయితే అంబికాపూర్ నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతమైన గాంధీ చౌక్ సమీపంలోని రాజీవ్ భవన్‌లో ఉన్న కార్యాలయంలో ఈ వరుస దొంగతనాలు జరగడంపై ఆ పార్టీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు.ఇక ఆ నీళ్ల ట్యాప్‌లను దొంగిలించిన తర్వాత దొంగలు బయటికి వెళ్లిపోయే ముందు (ఐ లవ్ యూ అంబికాపూర్) అంటూ రాసి వెళ్లడం గమనార్హం. ఈ ఘటనపై స్పందించిన కాంగ్రెస్ నేతలు.. అంబికాపూర్‌లో శాంతి భద్రతల పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో ఈ 3 దొంగతనాలు వెల్లడిస్తున్నాయని.. అదే సమయంలో పోలీసులు, నగరంలో భద్రతా పరిస్థితులపైనా తీవ్ర విమర్శలు చేశారు.ఇక ఈ ఘటన జరిగిన తర్వాత ఆ పార్టీ ఆఫీసును పరిశీలించిన కాంగ్రెస్ నాయకుడు బాలకృష్ణ



పాఠక్.. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయికి బానిసైన వ్యక్తులు లేదా సంఘ వ్యతిరేక శక్తులే ఈ చోరీలకు పాల్పడి ఉంటారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. అంబికాపూర్ నగరంలో నేరాలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయని.. పోలీసులు నిర్వహిస్తున్న రాత్రి గస్తీ కేవలం పేరుకే పరిమితమైందని ఆరోపించారు.నగరంలోని రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకో భద్రత లేకపోతే.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ నేతల ఫిర్యాదుతో ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. వీలైనంత తొందర్లో దొంగలను పట్టుకుంటామని తెలిపారు. ఈ ఘటన ఇప్పుడు స్థానికంగా తీసింది.

# భారత్‌లో తొలిసారి పట్టుబడిన 'జీహాదీ' డ్రగ్.. యుద్ధానికి, దీనికి లింకేంటి?

**ఢిల్లీ :** అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణాపై భారత ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. డ్రగ్స్ మాఫియాను అరికట్టడానికి అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం కోసం భారత్ తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో ఓ ప్రాంతంలో మే 11న సోదాలు నిర్వహించిన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో భారీ ఎత్తున డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. అక్కడ ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకోగా.. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో దాదాపు 200 కిలోల జిహాదీ డ్రగ్ పట్టుబడింది.దేశంలో తొలిసారి భారీ ఎత్తున జీహాదీ డ్రగ్ పట్టుబడింది. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో చేపట్టిన ఆపరేషన్‌లో భాగంగా వివాదాస్పద సింథటిక్ డ్రగ్ ' క్యాప్టగన్ 'ను స్వాధీనం చేసుకున్నట్టు కేంద్ర హోం మంత్రి అమిత్ షా శనివారం ప్రకటించారు. 'ఆపరేషన్ రేజ్‌పిల్'లో భాగంగా నిర్వహించిన సోదాల్లో దాదాపు రూ.182 కోట్ల విలువైన 'క్యాప్టగన్' ట్యాబ్లెట్లను గుర్తించినట్టు తెలిపారు. ఢిల్లీలోని నెబ్ సరాయ్ ప్రాంతంలో ఎన్సీబీ మే 11న ఈ ఆపరేషన్ నిర్వహించింది. ఢిల్లీలో 31.5 కిలోల క్యాప్టగన్ టాబ్లెట్లు దొరికాయని, వీటిని చపాతీ కటింగ్ మెషీన్‌లో రహస్యంగా దాచిపెట్టారని అన్నారు. జెడ్డా, సౌదీ అరేబియా గల్ఫ్ దేశాలకు ఈ డ్రగ్స్‌ను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించినట్లు అమిత్ షా తెలిపారు. అంతర్జాతీయ డ్రగ్స్ అక్రమ రవాణాతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సిరియా పౌరుడ్ని అరెస్టు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. టూరిస్ట్ వీసాపై 2024 నవంబరు 11న భారత్‌కు వచ్చాడని, జనవరి 1, 2025తో గడువు ముగిసినా అక్రమంగా దేశంలో ఉన్నట్టు గుర్తించారు. అతడి ఇచ్చిన సమాచారం ఆధారంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్ట్‌లో మే 14 సోదాలు నిర్వహించి, మూడు బ్యాగుల్లో దాచిన 196.2 కిలోల టాబ్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టినట్టు పేర్కొన్నారు.

అత్యంత చౌక ధరకు లభించే 'క్యాప్టగన్'ను 'జిహాదీ డ్రగ్', 'పేదవాడి కొకైన్'గా పిలుస్తారు. పశ్చిమాసియా దేశాలు, యుద్ధ ప్రాంతాల్లో ఈ డ్రగ్‌ను ఎక్కువగా వినియోగిస్తారు. సిరియా అంతర్యుద్ధం సమయంలో ఐసిస్ ఉగ్రవాదులు పెద్ద ఎత్తున దీనిని ఉపయోగించారు. ఈ డ్రగ్‌ను తీసుకుంటే ఎక్కువ గంటలు నిద్ర లేకుండా ఉండటం, అలసట, భయం



లేకపోవడం వంటి ప్రభావాలను కలిగిస్తుంది. అందుకే దీనిని 'జిహాదీ డ్రగ్' అని అంటారు. 1960 దశకంలో దృష్టిలోపం, నార్కోలెప్సీ ఉన్న రోగులకు చికిత్సలో ఈ ఔషధాన్ని ఉపయోగించేవారు. అయితే, దీనిని ఉపయోగిస్తే ఆ మత్తు అలవాటుగా మారుతుందని చాలా దేశాలు నిషేధించాయి. కానీ ఇది అసలైంది కాదు. ప్రస్తుతం బ్లాక్ మార్కెట్‌లో మాత్రమే లభిస్తోంది. ఈ డ్రగ్‌లో రహస్యంగా యాంఫెటమైన్, మెతాంఫెటమైన్ వంటి హానికారక రసాయనాలను కలుపుతున్నారు.ఈ డ్రగ్ తీసుకున్న తర్వాత కొద్దిసేపు ఉత్సాహంగా ఉన్నప్పటికీ దీర్ఘకాలికంగా తీవ్ర మానసిక సమస్యలు, హింసాత్మక ప్రవర్తన వంటి దుష్పరిణామాలను కలిగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈక్వెడార్ నుంచి వచ్చిన ఒక కంటైనర్‌లో దాచి ఉంచిన 349 కిలోగ్రాముల కొకైన్‌ను ముంబయిలో ఇటీవల పట్టుబడిన నేపథ్యంలో తాజా ఘటన ప్రాధాన్యతను సంతరించుకుంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కోసం అంతర్జాతీయ సిండికేట్లు వాణిజ్య సరుకులను, కంటైనర్ల ద్వారా జరిగే వ్యాపార మార్గాలను వినియోగించు కుంటున్నారనడానికి ఇదో ఉదాహరణ.ఈ సిండికేట్‌కు సంబంధించిన సేకరణ మూలాలు, ఆర్థిక మరియు హవాలా సంబంధాలు, లాజిస్టిక్స్ మధ్యవర్తులు, అంత ర్జాతీయ స్వీకర్తలు, మరియు విస్తృత అంతర్జాతీయ నెట్‌వర్క్‌ను గుర్తించడానికి ఎన్‌సిబి ఒక సమగ్ర దర్యాప్తును ప్రారం భిం చింది. మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరి యు దుర్వినియోగం అనే ప్రపంచ సమస్యకు సామూహిక ప్రతిస్పందనను నిర్ధారించడానికి, నిఘా సమాచార మార్పిడి, మాదకద్రవ్యాల కింగ్‌పిన్‌ల అప్పగింత, మరియు మాదకద్రవ్య ఉగ్రవాదం, డ్రగ్ కార్టెల్స్‌పై సమన్వయ చర్యల ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని బలోపేతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉంది.

# దారుణం.. తాగడానికి డబ్బులు ఇవ్వలేదని యువకుడి తలలో..



**లక్నో, మే 17:** ఉత్తర్‌ప్రదేశ్‌లో దారుణ సంఘటన చోటుచేసుకుంది. మద్యం కొను క్కోడానికి డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో యువకుడిపై దాడి చేశారు అతడి మిత్రులు. అత్యంత పాశవికంగా యువకుడి తలలో మేకు కొట్టారు. తీవ్రంగా గాయపడ్డ యువకుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. అలీగఢ్ జిల్లాలోని షాపూర్ కుతుబ్ గ్రామానికి చెందిన ఓ యువకుడికి మే 15వ తేదీన అతడి మిత్రులతో గొడవ జరిగింది. మిత్రులు మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వమని యువకుడిని అడిగారు.ఇందుకు అతడు ఒప్పుకోలేదు. దీంతో వారు అతడితో గొడవ పెట్టుకున్నారు. విచక్షణా రహితంగా యువ కుడిపై దాడి చేశారు. ఈ నేపథ్యంలోనే సుత్తె సాయంతో మేకును అతడి తలలో కొట్టారు. తీవ్రంగా గాయపడ్డ యువకుడిని కుటుం బస భ్యులు ఆస్పత్రికి తరలించారు. యువకుడి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీసుకెళ్లమని అక్కడి డాక్టర్లు చెప్పారు. కుటుంబసభ్యులు అతడిని జవహ ర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తీ సుకెళ్లారు. ప్రస్తుతం అక్కడే చికిత్స పొందుతు న్నాడు .సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. కుటుంబసభ్యులు ఇచ్చి న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ద ర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడి యాలో వైరల్‌గా మారింది. ఆ వీడియోలో యువకుడు తలలో మేకుతో ఉన్న దృశ్యాలు ఉన్నాయి.

# కేరళం క్యాబినెట్ కూర్పు ఇదే.. సీఎం పదవి సహా కాంగ్రెస్‌కు 12 మంత్రి పదవులు



**తిరువనంతపురం:** కేరళలో కొత్త ప్రభుత్వం కొలువుతీరనుంది. కాంగ్రెస్ సారథ్యంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఈనెల 18వ తేదీ సోమవారంనాడు ప్రమాణస్వీకారానికి సిద్ధమవుతోంది. క్యాబినెట్ కూర్పు కోసం చర్చలు తుదిదశకు చేరుకున్నాయి. మంత్రి పదవులకు సంబంధించి భాగస్వామ్య పక్షాలు విస్తృత చర్చల అనంతరం ఒక అవగాహనకు వచ్చినట్టు యూడీఎఫ్ వర్గాలు ఆదివారంనాడు తెలిపాయి.కేరళం కొత్త ప్రభుత్వంలో ముఖ్యమంత్రి పదవితో సహా కాంగ్రెస్‌కు 12 క్యాబినెట్ బెర్తులు లభించనున్నాయి. యూడీఎఫ్ కీలక భాగస్వామి అయిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్)కు 5 మంత్రి పదవులు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్‌పీ), కేరళ కాంగ్రెస్ (జోసెఫ్), కేరళ కాంగ్రెస్ (జాకోబ్), సీపీఎంలకు ఒక్కొక్క మంత్రి పదవి దక్కనున్నట్టు చెబుతున్నారు. అయితే అధికారికంగా మంత్రుల జాబితాను ప్రకటించాల్సి ఉంది.ఇటీవల జరిగిన కేరళం అసెంబ్లీ ఎన్నికల్లో 140 స్థానాలకు గాను యూడీఎఫ్ 102 సీట్లు గెలుచుకుని ఎల్డీఎఫ్ పదేళ్ల పాలనకు ఉద్వాసన పలికింది. ఎల్‌డీఎఫ్ కేవలం 35 సీట్లకు పరిమితమైంది. బీజేపీ 3 సీట్లలో విజయం సాధించింది.

# రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు.. రెండు కోచ్‌లు దగ్ధం

**తిరువనంతపురం :** నుంచి హజరత్ నిజాముద్దీన్ (ఢిల్లీ) వెళ్తున్న రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగాయి. ఆదివారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో రాజస్థాన్‌లోని కోటా దగ్గర షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. అధికారులు అప్రమత్తం కావ డంతో పెద్ద ప్రమాదం తప్పింది.. రైలు నుంచి ఆ బోగీలను వేరు చేశారు. బోగీల నుంచి ప్రయాణికుల్ని ముందుగానే కిందకు దించ డంతో పెద్ద ప్రమాదం తప్పింది.

మధ్యప్రదేశ్‌లో రైలు ప్రమాదం జరిగింది.. రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు కలకలం రేపాయి. త్రివేండ్రం నుంచి హజరత్ నిజాముద్దీన్ రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇవాళ తెల్లవారుజామున కోటా రైల్వే డివిజన్ పరిధిలోని రత్లాం స్టేషన్ నుంచి రైలు బయల్దేరగా.. ఆలోట్- విక్రమ్‌గఢ్ రైల్వే స్టేషన్ల మధ్యలో ఏసీ కోచ్ నుంచి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. రైలు కోచ్‌లో నుంచి మంటలు రావడాన్ని గార్డ్ గమనించి వెంటనే లోకో పైలట్‌ను అలర్ట్ చేశారు. వెంటనే రైలును అక్కడే నిలిపి వేయగా.. రైల్వే పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. బోగీల్లోని ప్రయాణికుల్ని అప్రమత్తం చేసి కిందకు దించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అంతకముందు బోగీల్లో నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు, మంటలు అంటుకోవడంతో ప్రయాణికులు భయంతో కేకలు వేశారు.రైల్వే అధికారులు వెంటనే రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి మంటలు అంటుకున్న బోగీలను వేరు చేశారు. ఆ తర్వాత ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటల్ని అదుపు చేశారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరిగలేదని చెబుతున్నారు. రాజధాని ఎక్స్‌ప్రెస్‌లో మంటలు చెలరేగిన ఘటన కారణంగా.. ఈ మార్గంలో వెళ్లే పలు రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఏసీ బోగీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నారు.. రైల్వే శాఖ ఈ ఘటనపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. రైల్వే సిబ్బంది సకాలంలో స్పందించడంతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.. పెద్ద ప్రమాదం తప్పింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.రైలులో ఆన్‌బోర్డ్ గార్డు మంటలు చెలరేగుతున్న విషయాన్ని గమనించిన వెంటనే సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. ఆయన కొద్దిసేపు కూడా ఆలస్యం చేయకుండా మంటలంటుకున్న విషయాన్ని లోకోపైలట్‌తో పాటుగా రైల్వే అధికారులకు సమాచారం ఇచ్చారు. రైల్వే గార్డు అత్యవసరంగా రైలును నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. రైలు ఆగిన వెంటనే రైల్వే సిబ్బంది వేగంగా స్పందించి, మంటలు చెలరేగిన కోచ్‌ను రలు నుంచి వేరు చేశారు. దీంతో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారని చెబుతున్నారు.



# పెద్ది... ముంబైలో ట్రైలర్ టేకోవర్ కు అంతా రెడీ!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో వస్తున్న భారీ చిత్రం 'పెద్ది'. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్ ఫుల్ స్పీడ్ లో కొనసాగనున్నాయి. ఈ చిత్రం ట్రైలర్‌ను మే 18న ముంబైలో ఒక గ్రాండ్ ఈవెంట్ లో విడుదల చేసేందుకు సర్వం సిద్ధమైంది. "అతడి పోరాటం రేపటి నుంచి మొదలు" అనే క్యాప్షన్‌తో పెద్ది టీమ్ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది.



"పెద్ది ట్రైలర్ టేకోవర్" పేరుతో ముంబైలోని జియో వరల్డ్ డ్రైవ్‌లో మే 18న మధ్యాహ్నం 3 గంటల నుంచి ఈ ఈవెంట్ జరగనుంది. ఈ సందర్భంగా సినిమా ట్రైలర్‌ను అభిమానులు, మీడియా సమక్షంలో విడుదల చేయనున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లు, ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా, విజయనగరం నేపథ్యంలో సాగే ఒక గ్రామీణ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది. కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ట్రైలర్ విడుదలకు ముందు ప్రమోషన్స్‌ను వేగవంతం చేసిన మేకర్స్, మే 17న నటుడు జగపతి బాబు పాత్రకు సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను విడుదల చేసి క్యూరియాసిటీని పెంచారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి చికిరి', 'రై రై రా రా' పాటలు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తుండగా, ఓవర్సీస్‌లో ప్రీ-సేల్స్ కూడా భారీ స్థాయిలో జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని జూన్ 4న తెలుగు, హిందీ, తమిళం సహా పలు భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# నాగ చైతన్య వృషకర్మ

## : రాజస్థాన్ షెడ్యూల్ పూర్తి.. త్వరలో రిలీజ్ డేట్



అక్కినేని నాగ చైతన్య హీరోగా, 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'వృషకర్మ'. ఈ మైథలాజికల్ థ్రిల్లర్‌కు సంబంధించి చిత్ర బృందం శనివారం ఒక ముఖ్యమైన అప్‌డేట్‌ను ప్రకటించింది. రాజస్థాన్‌లో జరిపిన కీలక షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర (ఎస్వీసీసీ) సోషల్ మీడియా ద్వారా తెలియజేసింది. "వృషకర్మ బృందం రాజస్థాన్‌లోని రాజకోటల మధ్య ఒక కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసింది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ముఖ్యంగా భారీ సీజీఐ వర్క్ వేగంగా జరుగుతున్నాయి. భారత ప్రేక్షకులకు మునుపెన్నడూ చూడని ఒక అద్భుతమైన అనుభూతిని అందించేందుకు సిద్ధమవుతున్నాం. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం" అని మేకర్స్ తెలిపారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన గ్లింప్స్ వీడియో సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచింది. దుష్టశక్తి ఆవహించిన వ్యక్తి వేసిన చిత్రం ప్రకారమే హత్య జరగడం వంటి అంశాలు ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పించాయి. తన 15 ఏళ్ల కెరీర్‌లో ఇంత భారీ స్థాయిలో, హెవీ వీఎఫ్‌ఎక్స్‌తో కూడిన సినిమా చేయలేదని నాగ చైతన్య గతంలోనే పేర్కొన్నారు. సుకుమార్ రైటింగ్స్, ఎస్వీసీసీ బ్యానర్లపై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, జయరాం కీలక పాత్రలు పోషిస్తున్నారు. సుకుమార్ కథ అందించిన ఈ చిత్రానికి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.

# నడిరోడ్డుపై పావలా శ్యామల..

## అండగా నిలిచిన నిర్మాత దిల్ రాజు





తీవ్ర అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతూ నడిరోడ్డుపై నిస్సహాయ స్థితిలో కనిపించిన సీనియర్ నటి పావలా శ్యామలను ఆదుకునేందుకు ప్రముఖ నిర్మాత దిల్ రాజు ముందుకు వచ్చారు. ఆమె దయనీయ పరిస్థితి గురించి సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ఆయన తక్షణమే స్పందించి ఆమె పూర్తి వైద్య బాధ్యతలను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఒకప్పుడు తన నటనతో తెలుగు ప్రేక్షకులను అలరించిన పావలా శ్యామల ప్రస్తుతం వృద్ధాప్యం, అనారోగ్యంతో బాధపడుతున్నారు. గత రాత్రి చికిత్స కోసం కూకట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా డబ్బు లేదనే కారణంతో యాజమాన్యం చేర్చుకోవడానికి నిరాకరించింది. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న శ్యామల, ఆమె కుమార్తెను క్యాబ్ డ్రైవర్ నడిరోడ్డుపై వదిలేసి వెళ్లిపోయాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఆర్కే ఫౌండేషన్ సహాయంతో ఆమెను ఆదుకున్నారు. పావలా శ్యామల దీనస్థితికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విషయం దిల్ రాజు దృష్టికి వెళ్లింది. వెంటనే చలించిపోయిన ఆయన, తన బృందాన్ని అప్రమత్తం చేశారు. పావలా శ్యామల ప్రస్తుతం కూకట్‌పల్లిలోని ప్రసాద్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని తెలుసుకుని, స్వయంగా ఆసుపత్రి వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల వివరాల ప్రకారం పావలా శ్యామల పిత్తాశయం (గాల్‌బ్లాడర్) సమస్యతో పాటు, అధిక క్రియాటినిన్ స్థాయులు, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ఆమెకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. "శ్యామలకు అత్యుత్తమ వైద్యం అందించండి. ఖర్చుల గురించి ఆందోళన అవసరం లేదు. పూర్తి బాధ్యత నేను తీసుకుంటాను. నా మేనేజర్లు మీతో టచ్‌లో ఉంటారు" అని దిల్ రాజు వైద్యులకు భరోసా ఇచ్చారు.

# మంచి ఫన్ సినిమా




లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు తన కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్ 'సింగ్ గీతం'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ చిత్రం సంగీతం, మ్యాజికల్ రియలిజంను మేళవించి ఓ యూనిక్ అనుభూతిని అందిస్తుంది. 'సింగ్ గీతం' జూన్ 11న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. వైజయంతి మూవీస్, స్వప్న సినిమా బ్యానర్ల పై నాగ్ అశ్విన్ నిర్మిస్తున్న'సింగ్ గీతం' టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. శనివారం మేకర్స్ ఈ సినిమా నుంచి హలో బాసు సాంగ్ లాంచ్ చేశారు. 'హలో బాసు' సాంగ్ పూర్తి స్థాయి ఫన్‌ఫుల్ ఎనర్జీతో ఆకట్టుకుంటోంది. దేవి శ్రీ ప్రసాద్ అందించిన ట్యూన్ క్యాచీగా ఉండటమే కాకుండా, వినగానే హమ్ చేయించేలా ఉంది. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ మాట్లాడుతూ "ఇది చాలా మంచి ఫన్ సినిమా. చాలా కొత్త ప్రయోగం. ఇది సింగీతం లాంగ్‌టైమ్ డ్రీమ్ ప్రాజెక్ట్. గత కొన్ని నెలలుగా ఆ కలను నిజం చేయడానికి మేమంతా ఎంతో కష్టపడి పని చేస్తున్నాం. ఈ సాంగ్ చూస్తే మీకే అర్థమవుతుంది ఇందులో ఎంత ఫన్ ఉందో. 'జాతిరత్నాలు' తర్వాత నేను నిర్మిస్తున్న సినిమా ఇది. ఆ సినిమాను ఎలా నవ్వుతూ ఎంజాయ్ చేశారో, ఈ సినిమాను కూడా అలాగే ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను"అని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ పాల్గొన్నారు

# తమిళ దర్శకుడు వేధించాడు..

## నాపై కేసు పెట్టారు : లావణ్య త్రిపాఠి సంచలన వ్యాఖ్యలు

ప్రముఖ నటి, కొణిదెల వారి కోడలు లావణ్య త్రిపాఠి తన కెరీర్‌లో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని, వ్యక్తిగత జీవిత విశేషాలను పంచుకున్నారు. పెళ్లి తర్వాత 'సతీ లీలావతి' చిత్రంతో తిరిగి ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె, తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు సంచలన విషయాలు వెల్లడించారు. చిత్ర పరిశ్రమలో తాను కూడా వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె తెలిపారు. కెరీర్ ఆరంభంలో ఓ తమిళ దర్శకుడు తనతో అసభ్యంగా ప్రవర్తించాడనీ దాంతో ఆ సినిమానే వదులుకున్నానని, దీనిపై చిత్రబృందం తన మీద కేసు పెట్టిందన్నారు. అంతటితో ఆగకుండా మీడియాలోనూ తప్పుడు కథనాలు రాయించారని, ఆ ఘటనతో మానసికంగా తాను కుంగిపోయానని తెలిపింది. అలాగే, బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన 'గీత గోవిందం' చిత్రంలో హీరోయిన్‌గా తొలి అవకాశం తనకే వచ్చిందని, అయితే ఆ సమయంలో వేరే సినిమాలతో బిజీగా ఉండటం వల్ల ఆ ఆఫర్‌ను వదులుకోవాల్సి వచ్చిందని లావణ్య వెల్లడించారు. ఇక వరుణ్ తేజ్‌తో తన ప్రేమ, వైవాహిక జీవితం గురించి మాట్లాడుతూ, "ఒక సినిమా వేడుకలో వరుణ్ కళ్లను చూసి ప్రేమలో పడ్డాను. ఆయన చాలా సపోర్టివ్‌గా ఉంటారు. మా మధ్య గొడవ వస్తే తను వాదిస్తాడు, నేను మౌనంగా ఉండిపోతాను. వరుణ్ లాంటి భర్త దొరకడం, మెగా కుటుంబంలోకి రావడం నా అదృష్టం" అని లావణ్య త్రిపాఠి తెలిపారు.



# మంచు మనోజ్ గొప్ప నిర్ణయం.. అసలైన

టాలీవుడ్ హీరో మంచు మనోజ్, ఆయన భార్య భూమా మౌనిక రెడ్డి కలిసి సమాజ సేవ కోసం ఒక మంచి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడానికి ముందే ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని ఈ దంపతులు నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగానే 'ఐక్య ధైర్య సేన సమితి' AIKYA ' తో ఒక సేవా సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మనోజ్ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించారు. మౌనిక ఆలోచనల నుంచి పుట్టిన ఈ సంస్థను తమ హృదయానికి చాలా దగ్గరైన విషయంగా వారు పేర్కొన్నారు. ఈ సంస్థ పూర్తిగా మానవత్వం, సేవా భావంతో పనిచేస్తుందని మనోజ్ స్పష్టం చేశారు. సమాజంలో కష్టాల్లో ఉన్న వారికి తోడుగా నిలవడం, అవసరమైన వారికి సహాయం అందించడమే ఈ సమితి ముఖ్య ఉద్దేశం. బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహించడం, ఎమర్జెన్సీ సమయాల్లో హెల్ప్ చేయడం, నిరుపేదలకు సపోర్ట్ ఇవ్వడం లాంటి పనులను ఈ సంస్థ ద్వారా చేయబోతున్నారు. క్కడ సహాయం కావాలన్నా తమ సంస్థ ముందుంటుందని మనోజ్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మనోజ్ ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ చెప్పారు. జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు చూసిన తర్వాత మనుషుల మధ్య ఉండే బంధం, మానవత్వం మాత్రమే నిజమైనవని తమకు అర్థమైందని అన్నారు. తమ ఇళ్ల తలుపులు ఎప్పుడూ సహాయం కోరే వారి కోసం తెరిచే ఉంటాయని, ఇప్పుడు ఆ నమ్మకానికి ఒక పేరు పెట్టి మరింత మందిని ఈ ప్రయాణంలో భాగస్వామ్యం చేయాలని అనుకుంటున్నట్లు వివరించారు. ఈ సంస్థ ద్వారా ఒకరికొకరు తోడుగా ఉంటూ సమాజంలో మార్పు తీసుకురావచ్చని వారు నమ్ముతున్నారు. ముఖ్యంగా ఈ సంస్థకు ఎలాంటి రాజకీయ సంబంధాలు లేవని మనోజ్ చాలా క్లియర్ గా అనౌన్స్ చేశారు. ఇది నిజాయితీగా సేవా దృక్పథంతో నడిచే ఆర్గనైజేషన్ అని, కేవలం తమది మాత్రమే కాకుండా మానవత్వాన్ని నమ్మే ప్రతి ఒక్కరిదీ అని చెప్పారు. సమాజం కోసం మంచి చేయాలనే తపన ఉన్న ఎవరైనా ఈ సంస్థతో కలిసి నడవచ్చని పిలుపునిచ్చారు. హృదయాలు కలిసినప్పుడు జీవితాలు మారడమే కాకుండా కొత్త ఆశలు చిగురిస్తాయని మనోజ్ ఎమోషనల్ గా రాసుకొచ్చారు.



AIKYA
DHAIRYA SENA SAMATHI
UNITY · COURAGE · SERVICE · IMPACT

# ప్రభుత్వ పాఠశాలల ఫలితాల్లో నూతనోత్సాహం

### టాప్-5 టెన్త్ విద్యార్థులతో మంత్రి టి.జీ. భరత్ గుప్తా ప్రత్యేక లంచ్ మీట్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 17)**
కర్నూలు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జీ. భరత్ గుప్తా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. తన నివాసంలో టాప్-5 విద్యార్థులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేసి వారితో కలిసి భోజనం చేశారు.
విద్యార్థులను స్వయంగా ఫోన్ చేసి ఇంటికి ఆహ్వానించిన మంత్రి, వారి ప్రతిభను కొనియాడుతూ నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. భవిష్యత్తులో ఉన్నత విద్యలో కూడా ఇదే పట్టుదలతో రాణించాలని విద్యార్థులకు సూచించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా తీర్చిదిద్దేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారని, అదే కారణంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు.
ఈ లంచ్ మీట్‌లో డాక్టర్ ఏ.పి.జే. అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్‌కు చెందిన పిక్కిలి లిఖిత (593), పింజరి గిరీష్ (591), మీసాల మేఘన (587), కురువ మల్లికార్జున (581) మార్కులు సాధించగా, సీ క్యాంపు మున్సిపల్ హైస్కూల్ విద్యార్థి గాజుల రోహిత్ 582 మార్కులతో ప్రతిభ కనబరిచారు.
మంత్రి స్వయంగా ఇంటికి పిలిచి అభినందించడం జీవితంలో మరచిపోలేని అనుభూతిగా ఉందని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రులు నారా లోకేష్, టి.జీ. భరత్ గుప్తాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వి.హెచ్.పి రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి మృతి బాధాకరం

### : టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 17)**
విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు నందిరెడ్డి సాయిరెడ్డి మృతి పట్ల మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.
కర్నూలు నగరంలోని ఏ.క్యాంపులో ఉన్న నందిరెడ్డి సాయిరెడ్డి నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.సామాజిక, ధార్మిక రంగాల్లో నందిరెడ్డి సాయిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన మరణం హిందూ సమాజానికి తీరని లోటని తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి..

## నలుగురికి తీవ్ర గాయాలు

**అవుకు మే 17 రిపబ్లిక్ (న్యూస్)**
అవుకు మండలం రామాపురం గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. క్రికెట్ మైదానాన్ని సిద్ధం చేస్తుండగా జరిగిన ప్రమాదంలో మహేంద్ర (22) అనే యువకుడు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు.గ్రామంలోని వడ్డె వీధి సమీపంలో క్రికెట్ పిచ్‌పై దుమ్ము రేగకుండా వాటర్ ట్యాంకర్ ద్వారా నీళ్లు చల్లుతున్న సమయంలో ట్యాంకర్‌పై నిలబడ్డ మహేంద్ర పైగా ఉన్న విద్యుత్ తీగలను గమనించకపోవడంతో ఒక్కసారిగా విద్యుత్ ఘాతానికి గురయ్యాడు.ఈ ఘటనలో నవీన్, శరత్ కుమార్, నూరి, ధరణి ఈశ్వర్‌లకు తీవ్ర గాయాలు కాగా వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.డిగ్రీ పూర్తి చేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న మహేంద్ర మృతి గ్రామంలో విషాదాన్ని నింపింది. తల్లి కూలిపని చేస్తూ చదివించిన కొడుకు మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.అవుకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మహేంద్ర (22)

# ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌తో పోలీసు సిబ్బందిలో ఉత్సాహం నింపిన కర్నూలు, నంద్యాల ఎస్పీలు

### క్రీడలతో ఒత్తిడి తగ్గి ఫిట్‌నెస్ పెరుగుతుందని స్పష్టం చేసిన విక్రాంత్ పాటిల్, సునీల్ షోరాణ్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 17)**
విధి నిర్వహణలో నిరంతరం ఒత్తిడిని ఎదుర్కొనే పోలీసు సిబ్బందికి క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందించడంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్, నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ తెలిపారు.
ఆదివారం కర్నూలులోని ఏపీఎస్పీ 2వ బెటాలియన్ మైదానంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పోలీసు సిబ్బందికి మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఇరు జిల్లాల ఎస్పీలు కలిసి ప్రారంభించారు. అనంతరం వారు స్వయంగా మ్యాచ్‌లో పాల్గొని క్రికెట్ ఆడుతూ పోలీసు సిబ్బందిని ఉత్సాహపరిచారు.
కర్నూలు జిల్లా పోలీసు జట్టుకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కెప్టెన్‌గా వ్యవహరించగా, నంద్యాల జిల్లా పోలీసు జట్టుకు నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్ కెప్టెన్‌గా వ్యవహరించారు. ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఫ్రెండ్లీ మ్యాచ్‌లో నంద్యాల జిల్లా పోలీసు జట్టు విజయం సాధించింది.



ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, పోలీసు సిబ్బందిలో ఒత్తిడిని తగ్గించడంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఫ్రెండ్లీ మ్యాచ్‌ను నిర్వహించినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధుల్లో ఉండే సిబ్బందికి క్రీడలు ఫిట్‌నెస్‌తో పాటు మానసిక ఉత్సాహాన్ని కూడా అందిస్తాయని పేర్కొన్నారు.
నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, కర్నూలు మరియు నంద్యాల జిల్లా పోలీసు సిబ్బంది మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించినట్లు తెలిపారు. క్రీడలు ఆరోగ్యానికి, శారీరక ధృడత్వానికి ఎంతో దోహదపడతాయని అన్నారు.
ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సుధాకర్, శ్రీనివాసులు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యాలయ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

## -కమిషనర్ చల్లా ఓబులేసు

### రూ.3.65 కోట్ల బిల్లుల మంజూరుతో పనులకు ఊతం

### రెండు రోజుల్లో పాత కార్యాలయం ఖాళీ చేయాలని ఆదేశం




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 17)**



కర్నూలు నగరపాలక సంస్థ నూతన కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన ఎన్ఆర్ పేటలోని పాత కార్యాలయ భవనాన్ని పరిశీలించి, అక్కడ ఇంకా మిగిలి ఉన్న పాత దస్త్రాలు, ఫర్నిచర్, ఇతర సామాగ్రిని వెంటనే తరలించాలని సూచించారు.రెండు రోజుల్లో పాత కార్యాలయం పూర్తిగా ఖాళీ కావాలని, ఎలాంటి సామాగ్రి అక్కడ మిగలకూడదని స్పష్టం చేశారు. నూతన కార్యాలయ నిర్మాణానికి ఆటంకం కలగకుండా త్వరలోనే పాత కార్యాలయ భవనాన్ని కూల్చివేయనున్నట్లు తెలిపారు.
గుత్తేదారుడికి బిల్లుల చెల్లింపుల ఆలస్యం కారణంగా నిర్మాణ పనులు నిలిచిపోయాయని, ఇటీవల రూ.3.65 కోట్ల బిల్లులు మంజూరు చేసినందున ఇకపై పనులను మరింత ముమ్మరంగా చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో కూడిన నూతన కార్యాలయం త్వరలో అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు కర్నూలు పోలీసుల ప్రత్యేక డ్రైవ్

### “డ్రగ్ డిటెక్షన్ కిట్స్”తో యువకులకు పరీక్షలు.. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని హెచ్చరిక





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 17)**
జిల్లాలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు కర్నూలు పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు ఇన్‌చార్జ్ డీఎస్పీ ఉపేంద్రబాబు ఆధ్వర్యంలో టూ టౌన్ సీఐ శ్రీధర్, ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది కలిసి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడం కాంపౌండ్, సంకల్ బాగ్ తదితర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అనుమానిత యువకులను గుర్తించి,



జిల్లా పోలీస్ శాఖ అందజేసిన “డ్రగ్ డిటెక్షన్ కిట్స్” సహాయంతో గంజాయి సేవించిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించిన పోలీసులు, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.
అలాగే గంజాయి సంబంధిత కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు, డయల్ 112, డయల్ 100 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com